# నినాదం
తెలంగాణ ప్రాంతీయం — నిఖార్సైన జర్నలిజం
బుధవారం
22 జూలై 2026


# ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

## ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

## పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టకుండా తరచూ తనిఖీలు చేయాలి: జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల బ్యూరో జూలై 21( నినాదం )**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఎస్ఐఆర్ ( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై మంగళ వారం రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాదు నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలక్ట్రోరల్ ఓటర్ జాబితాలో తప్పిదాలకు చోటు లేకుండా పారదర్శకంగా రూపొందించి అర్హులైన ఓటర్ల అందరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ ప్రక్రియను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. మొదట ఇంటింటి సర్వే నిర్వహించి ఎన్యుమరేషన్ పత్రాలను ప్రతి ఓటరుకు అందజేసినందున సకాలంలో పూరించి ఇచ్చేలా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు.

ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సంబంధిత జిల్లా అధికారులతో కలిసి వీసీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీసీ అనంతరం వివిధ మండలాల తహసిల్దార్లు, ఇతర అధికారులతో మాట్లాడారు. జిల్లాలో






ఇప్పటివరకు 79.75 శాతం డిజిటలైజేషన్ పూర్తి చేశారని, నిర్దేశిత గడువులోగా వంద శాతం పూర్తయ్యేలా ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. గద్వాల అర్బన్ లో 61 శాతం మాత్రమే డిజిటలైజేషన్ జరిగిందని, వార్డు అధికారులు, ఇతర వాలంటీర్ల సహకారం తీసుకొని ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ నిబంధనల ప్రకారం ఉండాలన్నారు. వలస వెళ్లిన, మృతి చెందిన, రెండు ఓట్లు కలిగిన ఓటర్ల వివరాలను రీవెరిఫికేషన్ చేసి ఓటరు జాబితాను తప్పులు లేకుండా పారదర్శకంగా రూపొందించాలన్నారు.

**ప్రజావాణి ఆర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి**

సీఎం, జిల్లా ప్రజావాణికి వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. విసి అనంతరం కలెక్టర్ అధికారులతో వివిధ అంశాలపై మాట్లాడారు. ప్రతి బుధవారం సంబంధిత శాఖల జిల్లా అధికారులు తమ సిబ్బందితో సమావేశాలు నిర్వహించి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల క్లియరెన్స్ కు కృషి చేయాలన్నారు. భూభారతి, సాదా బైనామా, తదితర దరఖాస్తులు పెండింగ్ లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. రేషన్ దుకాణాలను తరచూ తనిఖీ చేస్తూ పిడిఎస్ బియ్యం పక్కదారి పెట్టకుండా నిఘా ఉంచాలన్నారు. తహసిల్దార్ లు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వివిధ ధ్రువ పత్రాలను నిబంధనల ప్రకారం జారీ చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, ఎన్నికల విభాగం అధికారి మంజుల, వివిధ మండలాల తహసిల్దార్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# చారిత్రాత్మక "అద్వైత సంగమం

## కోటి నామార్చనకు తరలి రావాలి

## శబరిమల అయ్యప్ప ఆలయ మాజీ తంత్రి ఉన్నికృష్ణన్

**కామారెడ్డిప్రతినిధి, జూలై 21(నినాదం)**

హైదరాబాదులో ఈ ఏడాది నవంబర్ 21నుండి డిసెంబర్ 12 తేది వరకు 18 వేల మంది అయ్యప్ప స్వాములతో నిర్వహించే చారిత్రాత్మక "అద్వైత సంగమం – కోటి నామార్చన" కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందని శబరిమల అయ్యప్ప ఆలయ మాజీ తంత్రి ఉన్నికృష్ణన్ చెప్పారు. మంగళవారం ఆయన ఎల్లారెడ్డి పట్టణంలోని అయ్యప్ప ఆలయాన్ని సందర్శించారు. అయ్యప్పస్వామి దేవాలయాన్ని సందర్శించిన ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ ఉత్తర భాగానికి చెందిన కామారెడ్డి, మెదక్, నిజామాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లోని అన్ని మండలాల గురుస్వాములను ప్రత్యేకంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. మహాసంగమంలో వేలాది మంది అయ్యప్ప భక్తులు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్, మున్సిపల్ చైర్మెన్ పద్మ శ్రీకాంత్, వైస్ చైర్మెన్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి వి. రాజేందర్ నాథ్, కమిటీ గౌరవ అధ్యక్షులు ముదిగొండ చంద్రం, సలహాదారులు నునుగొండ శ్రీనివాస్, కోశాదికారి ఈశ్వర్ గౌడ్, ప్రతినిధులు ఆకుల కిష్టయ్య, నాయిని ససైరాములు, చిన్న, భూపాల్, భక్తులు పాల్గొన్నారు.



# మారుతున్న వాతావరణం... మారాల్సింది పంటల ఎంపికే

**భిక్నూర్, జూలై 21 (నినాదం)**

ప్రస్తుతం నెలకొన్న ఎల్నినో వాతావరణ పరిస్థితుల కారణంగా రైతులు పంటల ఎంపికలో జాగ్రత్తగా వ్యవహరించాలని మండల వ్యవసాయ అధికారి నాగరాజు రెడ్డి సూచించారు. మంగళవారం భిక్నూర్ రైతు వేదికలో నిర్వహించిన రైతుల అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సీజన్‌లో వర్షాలు సక్రమంగా కురవకపోయే అవకాశం ఉన్నందున ఎక్కువ నీరు అవసరమయ్యే పంటల కంటే తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను సాగు చేయడం మంచిదని తెలిపారు. పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుంటే ఖర్చు తగ్గడంతో పాటు నష్టాలను కూడా నివారించవచ్చని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భిక్నూర్ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, వ్యవసాయ విస్తరణ అధికారులు రాజేష్, దీక్షిత్, ప్రియాంకతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# అకస్మితంగా హాస్టల్స్ తనిఖీ చేసిన ఇప్ప ఉమారాణి శ్రీనివాస్

## మున్సిపల్ చైర్ పర్సన్

**కామారెడ్డి రూరల్,జూలై 21 (నినాదం)**



కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎస్సీ,ఎస్టీ హాస్టల్ లో నీటి సమస్య ఉందని తెలుసుకొని స్వయంగా అక్కడికి వెళ్లి సమస్య తెలుసుకొని సంబందిత మిషన్ భగీరత డిపార్ట్మెంట్ వాళ్ళతో మాట్లాడి పరిష్కారం చేయించడం జరిగింది.వారం రోజుల్లో నీటి సమస్య తీర్చాలని సంబందిత అధికారులను ఆదేశించడం జరిగింది.అలాగే విద్యార్థినులతో మాట్లాడి విద్యార్థినులకు ఆహారం వడ్డించి నాన్యత విషయంలో రాజీ పడద్దని ఆదేశించడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్థానిక కౌన్సిలర్ వనిత రామ్మోహన్,డీఈ హన్మంత్ రావ్,హాస్టల్ వార్డెన్ స్వప్న సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మధిర రోడ్డు నిర్మాణం

# త్వరగా పూర్తి చేయాలి

### కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

### సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్

### రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టిన సిపిఐ(ఎం) శ్రేణులు





**వైరా, జులై 21( నినాదం)**

వైరా–మధిర రోడ్డు నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయాలని, రోడ్డు నిర్మాణంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పూర్తిగా దెబ్బతిని నిత్య ప్రమాదాలకు నిలయమైన మధిర రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ సోషల్ వెల్ఫేర్ స్కూల్ వద్ద సిపిఐ(ఎం) శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. దాంతో రోడ్డుకు ఇరు వైపులా కిలో మీటర్ వరకు ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్ మాట్లాడుతూ కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణం చేపట్టి మూడు సంవత్సరాలు అవుతున్నా,నేటికీ రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదని విమర్శించారు. రోడ్డు పూర్తిగా దెబ్బతిని మోకాళ్ళ లోతు గుంటలు పడి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని, ఆర్ అండ్ బి అధికారులు పనుల నాణ్యతపై పర్యవేక్షణ చేయాలని డిమాండ్ చేశారు. వైరా ఎస్ఐ పుష్పాల రామారావు ధర్నా వద్దకు చేరుకుని కాంట్రాక్టర్, ఆర్ ఎండ్ బి అధికారులతో మాట్లాడి రోడ్డుపై గుంతలకు వెంటనే మరమ్మతులు చేపిస్తామని, నిర్మాణ పనులు నాణ్యతగా త్వరగా పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్, తోట నాగేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, ద్రోణాదుల నాగేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, ఓర్సు సీతారాములు, మల్లెంపాటి ప్రసాదరావు, మల్లెంపాటి రామారావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, మాడపాటి వెంకటేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, చావా కళావతి, అమరనేని కృష్ణ, బైరవ వెంకటేశ్వరరావు, మామిళ్ళ సుగుణ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలను విస్మరిస్తున్న పాలకులు

### -ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు

### -సిపిఐ ప్రజా సంఘాల సమావేశంలో బాగం

**ఖమ్మం, జులై 21(నినాదం ):**

కేంద్ర, రాష్ట్ర పాలకులు ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని, సామాన్యుల కంటే కార్పొరేట్ శక్తుల పట్ల సానుకూలత ప్రదర్శిస్తున్నారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. మోడీ సర్కార్ ప్రజల గురించి ఆలోచించడం లేదని పేద, మధ్యతరగతి ప్రజలు బతకలేని స్థితికి ప్రభుత్వ చర్యలు నెట్టివేస్తున్నాయన్నారు. సిపిఐ ప్రజా సంఘాల సంయుక్త –సమావేశం మంగళవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో జరిగింది. బిజి క్లెమెంట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాగం హేమంతరావు –మాట్లాడుతూ వ్యవసాయ రంగ సబ్సిడీలను ఎత్తివేసి వ్యవసాయ రంగాన్ని సైతం కార్పొరేట్ పరిధిలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. –రసాయనిక ఎరువులపై సబ్సిడీ ఎత్తివేత, ఇతర దేశాల నుంచి జీరో ట్యాక్స్ తో వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి కార్పొరేటీకరణలో భాగంగానే =జరుగుతున్నాయని ఆయన తెలిపారు. అంబానీ, అదానీ తప్ప వేరే సమూహాల గురించి ప్రభుత్వం ఆలోచించడం లేదని వారి కనుసన్నల్లోనే –ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసి విబి జీ రాం జీ పథకాన్ని తీసుకు వచ్చారని అదే క్రమంలో నాలుగు లేబర్ కోడ్స్ను అమల్లోకి తెచ్చారని –ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో కూడా ప్రజలకు ఇచ్చిన హామీల గురించి పట్టించుకోవడం లేదని హేమంతరావు తెలిపారు. పంటల బీమా పథకాన్ని అమలు చేయడంతో పాటు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. ఆగస్టు –ఆరు నుంచి 15 వరకు ఖమ్మం జిల్లాలో పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పాదయాత్రకు సంబంధించిన ఏర్పాట్లపై ప్రజా –సంఘాల సమావేశంలో సమీక్షించారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర –సమితి సభ్యులు యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, మహ్మద్ సలాం, అజ్మీర రామ్మూర్తి పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం జిల్లా కన్వీనర్‌గా రాపాక శంకర్ నియామకం

### త్వరలో జిల్లా మహాసభ నిర్వహించి కొత్త కార్యవర్గం ఎన్నికలు

**కరీంనగర్, జులై21(నినాదం)**

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం కరీంనగర్ జిల్లా కన్వీనర్‌గా రాపాక శంకర్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కాదేపురం గంగన్న ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన జిల్లా కన్వీనర్ ఆధ్వర్యంలో త్వరలో జిల్లా మహాసభను ఘనంగా నిర్వహించి, అందులో కొత్త జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, జాతి ఆత్మగౌరవం కోసం సభ్యులందరూ విభేదాలను పక్కనబెట్టి ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.



# రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలి

### మండల వ్యవసాయ అధికారి నాగజ్యోతి

**కోడేరు జూలై 21( నినాదం)**

కోడేరు మండలానికి చెందిన రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి నాగజ్యోతి మంగళవారం నాడు తెలిపారు ఎల్ ని నో కారణంగా వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఎక్కువ నీరు అవసరమున్న పంటలను కాకుండా తక్కువ నీరు అవసరమున్న పంటలను వేసుకోవాలని ఆమె సూచించారు కంది మొక్కజొన్న పెసర మినుము వేరుశనగ కొర్రలు రాగులు వివిధ రకాల పంటలను సాగు చేసి అధిక దిగుబడులను పొందాలని ఆమె అన్నారుఎక్కువ పెట్టుబడి పెట్టి వరి పంటను సాగు చేయడం వలన సకాలంలో నీరు లేకపోతే వరి పంట చేతికి రాకపోవడంతో రైతులు చేసిన అప్పులు తీరకపోవడంతో రైతు లు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది కాబట్టి రైతులు వర్షాలను దృష్టిలో ఉంచుకొని మాత్రమే సాగు చేయాలని ఆమె తెలిపారు రైతులు వరి పంటనే కాకుండా ఆరుతడి పంటలను కూడా సాగు చేసి అధిక లాభాలు పొందే విధంగా సాగు చేయాలని ఆమె రైతులను కోరారు



# చిన్నారుల ఆరోగ్యానికి పెద్దపీట

### శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ పాఠశాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**గద్వాల ప్రతినిధి జూలై 20 (నినాదం)**

జాతీయ నూలు పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఎర్రవల్లిలోని శ్రీ సరస్వతి ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.పాఠశాల కరస్పాండెంట్ శ్రీమతి మధులిక గోవర్ధన్ రెడ్డి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎంపీహెచ్ఈవో శేఖర్ శెట్టి, పీహెచ్‌సీ సిబ్బంది పరిమళ, ఆశా వర్కర్ సుగుణ ఆధ్వర్యంలో మాత్రలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మధులిక గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, ఆల్బెండజోల్ మాత్రలు పేగుల్లోని నూలు పురుగులను నిర్మూలించి, రక్తహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈ మాత్రలు తప్పనిసరిగా వేయించాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీర గోవర్ధన్ రెడ్డి, డైరెక్టర్ వీర శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ స్రవంతి, వైస్ ప్రిన్సిపల్ నవీన్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. చిన్నారుల్లో నూలు పురుగుల నివారణపై అవగాహన కల్పించారు.

# రాజకీయ పంతాలు పట్టింపులు విడనాడండి

### రైతుల, ప్రజల సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధికి కృషి చేయండి...

**ఆర్మూర్, జూలై 21 (నినాదం)**



నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ పట్టణంలో ఆర్మూర్ మాజీ వైస్ ఎంపీపీ, ఈ. గంగాధర్, డొంకేశ్వర్ మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నక్కల భూమేశ్వర్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఆర్మూర్ నియోజకవర్గంలో జాతీయ పార్టీ నాయకులైన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, అధికార పార్టీకి చెందిన వినయ్ రెడ్డిలు తమ ఆధిపత్య రాజకీయ పెత్తనాలు వీడనాడి, రైతుల, ప్రజల సమస్యలపై దృష్టి సారించి అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల ఆధార అభిమానాలు పొందాలని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా జిల్లాలో, ఆర్మూర్ డివిజన్ పరిధిలో రైతాంగం ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతుంటే, ఇరువురు నాయకులు ఇప్పటికైనా కట్టుబడి సమిష్టిగా రైతాంగ సమస్యలను, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ కృషి చేయాలని వారు పేర్కొన్నారు. రైతుల సమస్యలను పక్కనపెట్టి ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సరికాదన్నారు. ఒకపక్క రాష్ట్రంలో ఎలినినో ప్రభావంతో రైతులు సాగు నీటితో నానా ఇబ్బందులకు గురవుతున్నారని, రైతన్న సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని చిత్తశుద్ధితో ఇరువురు నాయకులు కలిసి మేడిగడ్డ నుండి రివర్స్ పంపింగ్ ద్వారా రైతులకు సాగునీరు అందించి ఆదుకోవాలని అన్నారు. అంతేకాకుండా గుత్ప, అలీ సాగర్ ఎత్తిపోతల ద్వారా సాగునీరు రైతులకు అందించాలన్నారు. రివర్స్ పంపింగ్ ద్వారా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టును నీటితో నింపి రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే రాబోవు రోజుల్లో తాగునీటి ఎద్దడి సైతం నెలకొంటుందని, దీంతో నాయకులపై మరింత ఒత్తిడి పెరుగుతుందన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు సంక్షేమానికి పాటుపడడం లేదని వారన్నారు. గత ప్రభుత్వం కరువు నెలకొన్న సమయంలో రైతులను ఆదుకునేందుకు కాలేశ్వరం వద్ద 16 ప్రాజెక్టులు నిర్మించింది అని, అందులో మేడిగడ్డ కుంగిపోయినప్పటికీ, రివర్స్ పంపింగ్ ద్వారా రైతులను ఆదుకొని పంటలు సాగు చేసేందుకు నిర్మించింది అని, ఇప్పటికైనా ఇప్పటికైనా బిజెపి, కాంగ్రెస్ అనే భేదం లేకుండా నాయకులు రివర్స్ పంపింగ్ ద్వారా రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటికీ ఎరువుల కొరత ఉందని, పూర్తిస్థాయిలో రైతు భరోసా అందించలేదని, నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం లేదని, వీటిపై దృష్టి సారించి అమలు చేసి రైతుల అభివృద్ధికి పాటుపడాలన్నారు. భూగర్భ జలాలు పడిపోయిన నేపథ్యంలో, సాగునీరు, తాగునీరు, విద్యుత్ సరఫరా చేసి రైతులను, ప్రజలను ఆదుకోవాలని వారు కోరారు. సాగు, త్రాగు నీరు సమస్యలు పరిష్కరించక పోతే రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. ఇద్దరు జాతీయ పార్టీకి చెందిన నాయకులు రైతాంగం, ప్రజల అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు



# కల్లుగీత కార్మికుల హక్కుల కోసం బస్సు యాత్ర జయప్రదం చేయాలి

### కల్లుగీత సంఘం జిల్లా అధ్యక్షుడు సైదగౌని వెంకట్ గౌడ్

**కామారెడ్డి రూరల్,జూలై 21 (నినాదం)**

కల్లుగీత వృత్తి రక్షణ,కార్మికుల హక్కుల సాధన కోసం ఆగస్టు 2 నుంచి 18 వరకు చేపట్టనున్న చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు సైదగౌని వెంకట్ గౌడ్ కోరారు.కామారెడ్డి కల్లుగీత వృత్తి రక్షణ,కార్మికుల హక్కుల సాధన కోసం ఆగస్టు 2 నుంచి 18 వరకు చేపట్టనున్న చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు సైదగౌని వెంకట్ గౌడ్ కోరారు.మంగళవారం కామారెడ్డి పట్టణంలోని ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్‌లో చైతన్య యాత్ర పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.

**హామీలను నెరవేర్చాలి.**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.గీత కార్మికుల సమస్యలను ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు.50ఏళ్లు పూర్తి చేసుకున్న గౌడ కార్మికులకు పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్వాయి సర్దార్ పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.తెలంగాణ వ్యాప్తంగా గీత కార్మికుల సమస్యలను ప్రజలకు తెలియజేయడమే ఈ యాత్ర ఉద్దేశమని తెలిపారు.మహబూబాబాద్ జిల్లా నుంచి ప్రారంభమయ్యే ఈ బస్సు యాత్ర ఆగస్టు 12న ఉదయం 10 గంటలకు కామారెడ్డి జిల్లా మాచారెడ్డికి చేరుకుంటుందని,అక్కడి నుంచి బైక్ ర్యాలీగా కామారెడ్డికి వచ్చి బహిరంగ సభ నిర్వహిస్తామని చెప్పారు.ఈ సభను గౌడ సంఘ సభ్యులంతా ఐక్యంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్,నారాగౌడ్,సాయాగౌడ్,రాజా గౌడ్,శంకర్ గౌడ్,సత్యాగౌడ్,రామాగౌడ్,రాజేందర్ గౌడ్,జీవన్ గౌడ్,రమేష్ గౌడ్,దేవాగౌడ్,అంజాగౌడ్,బస్వగౌడ్,మోహన్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 22 జులై 2026


# స్వరాష్ట్రంలో మీడియా 'తెలంగాణీకరణ' చెందాలి

ప్రమాదంలో పడిన తెలంగాణ అస్తిత్వాన్ని పరిరక్షించుకోవాలి

తెలంగాణ కేంద్రంగా తెలంగాణ ప్రజాప్రయోజనాల కోసమే ఇక్కడి మీడియా పనిచేయాలి

ఈ దిశగా ప్రభుత్వమూ ప్రజలు మేధావి వర్గాలు కృషి చేయాలి

టిజెఎఫ్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తోంది.

తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (TJF) అధ్యక్షుడు అల్లం నారాయణ







**హైదరాబాద్, జూలై 21 (నినాదం):** తెలంగాణ అస్తిత్వం మరోమారు ప్రమాదంలో పడే పరిస్థితులు తలెత్తుతున్న నేపథ్యంలో నాటి ఉద్యమ స్ఫూర్తితో ప్రతీవొక్క తెలంగాణ జర్నలిస్టు అప్రమత్తం కావాలని, తెలంగాణ ఉద్యమంలో నిర్వర్తించిన పాత్రను కొనసాగించాల్సిన అవసరం ఉందని టిజెఎఫ్ ఆత్మీయ సమ్మేళనంలో వక్తలు అభిప్రాయ పడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధన జరిగి 12 ఏళ్లు ముగిసినందున టిజెఎఫ్ తన తటస్థ వైఖరిని విడనాడి ఉద్యమ స్ఫూర్తితో పనిచేయాలని సమ్మేళనానికి హాజరైన జర్నలిస్ట్ లు అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రజల కోసం టి జె ఎఫ్ ఎప్పుడూ ప్రశ్నిస్తుందని టీజెఎఫ్ అధ్యక్షుడు అల్లం నారాయణ స్పష్టం చేశారు. నూతన రాష్ట్రంలో యే పార్టీ ప్రభుత్వం ఏర్పాటైనా స్వయం పాలన నిలదొక్కుకునేదాకా పదేండ్లదాకా మద్దతు ప్రకటించాలని నాడు ఎన్నికలముందే టిజెఎఫ్ చేసుకున్న తీర్మానాన్ని ఆయన గుర్తుచేశారు. తెలంగాణలో ఏర్పాటయ్యే తొట్టతొలి ప్రభుత్వానికి పదేండ్ల ఉమ్మడి రాజధాని సమయం గడిచి,బాలారిష్టాలను దాటి, ఆంధ్రా పొత్తులేని స్వతంత్ర రాజధాని కలిగిన ప్రత్యేక రాష్ట్రం గా అవతరించేదాక బేషరతు మద్దతిచ్చి స్వయం పాలనను నిలబెట్టుకోవాలని టిజెఎఫ్ చేసుకున్న నాటి తీర్మానం గడువు ముగిసిందన్నారు. ఇకనుంచి రాబోయే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలను ఏమాత్రం మొహమాటం లేకుండా ప్రజా పక్షం వహించి టిజెఎఫ్ ప్రశ్నిస్తుందని పునరుద్ఘాటించారు. తెలంగాణ అస్తిత్వ పరిరక్షణే ధ్యేయంగా నాటి ఉద్యమ స్ఫూర్తిని కనబరుస్తూ తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టు గా ముందుకు సాగుతుందని పునరుద్ఘాటించారు. కాగా నూతనంగా జర్నలిస్టుల వృత్తిలోకి వస్తున్న యువత టిజెఎఫ్ ను ముందుకు నడిపించాలని అల్లం నారాయణ ఆహ్వానించారు. తెలంగాణ జర్నలిస్టుల ఫోరం (టిజెఎఫ్) 25 యేండ్ల ఆవిర్భావం సందర్భంగా హైద్రాబాద్ లో ఆత్మీయ కలయిక జరిగింది. నాటి వ్యవస్థాపకుల తో సహా, 2001 నుంచి నేటి వరకు టీజెఎఫ్ వేదికగా పనిచేసిన జర్నలిస్టులందరూ ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, వీడియో గ్రాఫర్లు, ఫోటో గ్రాఫర్లు, ఫ్రీలాన్స్ జర్నలిస్టులు, పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమం సందర్భంగా, పలు మీడియా ఛానల్లు పత్రికల్లో పనిచేస్తూనే నాటి ఆంధ్రా యాజమాన్యాలకు వ్యతిరేకంగా తెలంగాణ కోసం పనిచేసిన తీరు గురించి, వారి వారి అనుభవాలను ఈథ సందర్భంగా పంచుకున్నారు. తెలంగాణలోని పత్రికల్లో ఛానెల్ లలో తెలంగాణ ఎడిటర్లే ఉండాలనీ, తెలంగాణ విడిపోయాక కూడా తెలంగాణ జర్నలి స్ట్ లపట్ల వివక్ష కొనసా గు తుందనీ పలువురు జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగా ణ ఆత్మగౌరవం కోసం, అస్తిత్వం కోసం, రాష్ట్రసాధనకోసం పోరాడు తున్న తెలంగాణ సబ్బండ వర్గాల, సకల జనుల వార్తలను ప్రసారం చేయాడానికి వారు పడ్డ బాధలను, అనుభవించిన వివక్షగురించి వొక్కొక్కరూ వివరించారు. ఈసంద్భంగా అమరులు, జర్నలిస్టుల త్యాగాల చరిత్రను యాది చేసుకుంటుంటే అక్కడ ఉద్విగ్నవా తావారణం అలుముకున్నది. ఈ సందర్భంగా సీనియర్ సంపాద కులు ఆంధ్రజ్యోతి మాజీ ఎడిటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం అనేక పోరాటాల దశలను దాటుకుంటూ ప్రయాణం సాగించిందని వివరించారు. తెలంగాణ ఉద్యమం రాష్ట్ర సాధన అనంతర పాలనాకాలం అనే ఈ సంధి కాలాన్ని మరింత అవగాహన చేసుకోవాల్సి వున్నదని, చరిత్రను రికార్డు చేయాల్సిన అవసరమున్నదని, అల్లం నారాయణతో పాటు ప్రతీవొక్క ఉద్యమ జర్నలిస్టు వారి వారి అనుభవాలను గ్రంథస్తం చేయాల్సిన అవసరమున్నదన్నారు. తెలంగాణ జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టులుగా టిజెఎఫ్ పాత్ర గొప్పదన్నారు. తెలంగాణ సమాజం నిత్యం చైతన్యంతో వుంటుందనీ తానుకూడా ఆంధ్రజ్యోతిలో ఎడిటర్ గా పనిచేస్తున్నప్పుడు ఉద్యమకారుల నుంచి వ్యతిరేకతను ఎదుర్కున్నానని గుర్తు చేసుకున్నారు. ఆంధ్రజ్యోతి ఎడిటర్ గా తన అనుభవాలను త్వరలో రికార్డు చేయనున్నట్టు కెఎస్ తెలిపారు,. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు అంబేద్కర్ ఓపెన్ యూనిర్శిటీ వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో అన్ని వర్గాలను కలుపుకుపోతూ ఉద్యమం సల్లపడ్డ పుడల్లా అన్ని పార్టీలను ఉద్యమ సంస్థలను మేధావులను సమన్వ యం చేసుకుంటూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోశించిన ఘనత తెలంగాణ జర్నలిస్టులదని తెలిపారు. నాడు వొక విప్లవకా రుడుగా గన్ను పట్టి, అనంతర కాలంలో పెన్నుపట్టి జర్నలిస్టుగా పనిచేస్తూ, తెలంగాణ ఉద్యమంలో టిజెఎఫ్ అధ్యక్షుడు గా తనవంతు పాత్రను పోశించి, రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోశించిన జర్నలిస్టుల నేతగా అల్లం నారాయణ పాత్ర కీలకమని పేర్కొన్నారు. ప్రపంచ చరిత్రలో వొక ప్రాంతీయ అస్తిత్వం కోసం జరిగిన పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్న ఘనత వొక్క తెలంగాణ జర్నలిస్టులకే దక్కుతుం దని సీనియర్ జర్నలిస్టు రచయిత జూలూరి గౌరీశంకర్ తెలిపారు. తెలంగాణ సాధించుకున్న అనంతర కాలం లో ప్రభుత్వాలను ప్రశ్నించడంలో టిజెఎఫ్ కొంత వెనకపడి వున్నదని, ఇప్పటికైన మంచిని మంచి అంటూ చెడును చెడుఅంటూ విమర్శిస్తూ ప్రజాపక్షం వహించాలని నమస్తే తెలంగాణ మాజీ సంపాదకులు కట్టా శేఖర్రెడ్డి సూచించారు. 'తెలంగాణ మీ అయ్య జాగీరా' అంటూ రెచ్చిపోతున్నతెలంగాణ వ్యతిరేక శక్తులవల్ల తెలంగాణ అస్తిత్వం మరోమారు ప్రమాదంలో పడిందని, తెలంగాణ ద్రోహులను తరిమికొట్టే కీలక పాత్రను తెలంగాణ జర్నలిస్టు ఫోరం పోశించాల్సిన సందర్భం వచ్చిందని టీ న్యూస్ సీఈవో శైలేష్ రెడ్డి తెలిపారు. టిజెఎఫ్ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన వ్యవస్థాపక సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమన్వయంతో అధ్యక్షుడు అల్లం నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ ఆత్మీయ సమావేశంలో టి.జె ఎఫ్ వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ క్రియాశీల సభ్యులు..పాల్గొన్నారు,. వారిలో రమణ కుమార్, పిట్టల శ్రీశైలం,శశికాంత్, కందుకూరి రమేశ్ బాబు తదితరులున్నారు. ఈ సందర్భంగా టిజెఎఫ్ ఉపాధ్యక్షుడు పి వి శ్రీనివాస్, రమేశ్ హజారి, డొంతు రమేష్, గుంటిపల్లి వెంకట్, టి జెఫ్ కోశాధికారి ఆస్కాని మారుతీ సాగర్, టీ జె ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు యోగానంద్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శేఖర్, సంపత్, సతీష్, నవీన్ యార, బిజిగిరి శ్రీనివాస్ ,కట్టాకవిత, కరుణ, సుమ బాల,కవిత, సరిత, నర్రా విజయ్, సాధిక్, గుప్తా, రమేశ్ వైట్ల, రమా సరస్వతి, యశోద,సాధిక్, కంబాలపల్లి కృష్ణ, మహేశ్, సూరజ్ భరద్వాజ్, మైక్ టీవీ సతీశ్, చైతన్య, పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ పూజలతో కరుణించిన వరుణుడు

ఏడవ వార్డులో ఆనందం..

మహిళల ప్రార్థనలకు ఫలితం: కౌన్సిలర్ ఊట్ల వర ప్రదీప్





**సుల్తానాబాద్, జూలై 21 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు సమక్షంలో గ్రామదేవతలకు నిర్వహించిన ప్రత్యేక పూజల అ నంతరం వర్షాలు ప్రారంభం కావడం ఆనందాన్ని కలిగించిందని సుల్తానాబాద్ మున్సిపాలిటీ 7వ వార్డు కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్ పేర్కొన్నారు. సో మవారం 7వ వార్డులో బస్తీ దవాఖాన శంకుస్థా పన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్ర భుత్వ విప్ విజయ రమణా రావుతో కలిసి యా దవ మహిళలు గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థిం చారు. అదే రోజు రాత్రి నుంచి వర్షాలు ప్రారంభం కావడం శుభపరిణామమని వరప్రదీప్ హర్షం వ్య క్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయ రమణారావుకు 7వ వార్డు మహిళలు, ప్రజలు త మ కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వర్షాల కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చిన యాదవ మహిళలకు, ముస్లిం మైనార్టీ సోదరుల కు, ఇతర మహిళలకు వరప్రదీప్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాలు ఆలస్య మైన నేపథ్యంలో ప్రజల్లో ఆందోళన నెలకొందని, అలాంటి సమయంలో ప్రతిపక్షాలు అనవసర వి మర్శలు చేయడం సమంజసం కాదని అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు రైతుల్లో కొత్త ఆశలు నింపడమే కాకుండా ప్రతిపక్షాల విమర్శలకు స మాధానం చెప్పినట్లుగా భావిస్తున్నామని వర ప్రదీప్ పేర్కొన్నారు. మంచి వర్షాలు కురిసి పం టలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు.



# 17 బూత్‌లపై బిజెపి ఫోకస్

ఎస్ ఐ ఆర్ కార్యచరణ కు శ్రీకారం

ఓటరు జాబితాలపై క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపు



**సుల్తానాబాద్, జూలై 21 (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రతిష్టా త్మకంగా చేపట్టిన సార్ ప్రక్రియ కార్యక్రమాన్ని క్షే త్రస్థాయిలో విజయవంతం చేసేందుకు సుల్తానా బాద్ మున్సిపాలిటీ బీజేపీ సన్నద్ధమైంది. రాష్ట్ర, జిల్లా శాఖల పిలుపు మేరకు మున్సిపాలిటీ ప రిధిలోని 17 బి ఎల్ ఎ– 2 ల ప్రత్యేక సమీక్షా స మావేశం మంగళవారం నీరుకుల్ల రోడ్డులోని ఎస్ ఆర్ గార్డెన్స్‌లో నిర్వహించారు. మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షుడు కూకట్ల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి మున్సిపాలిటీ ఇన్‌చార్జి, జిల్లా ఉపాధ్యక్షుడు సౌదరి మ హేందర్ యాదవ్, బి ఎల్ ఎ –1 బెజ్జంకి దిలీప్ కుమార్ ముఖ్య అ తిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బూ త్‌ల వారీగా నియమితులైన బి ఎల్ ఎ–2లకు ఎ న్నికల జాబితాల పరిశీలన, కొత్త ఓటర్ల నమోదు, అర్హులైన ప్రతి ఓటరికి అవకాశం కల్పించడం, పార్టీ నిర్దేశించిన కార్యాచరణను సమర్థవంతంగా అమ లు చేయడం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. బూత్ స్థాయిలో ప్రతి కార్యకర్త బాధ్య తాయుతంగా వ్యవహరించి, ప్రజలతో నిరంతరం సంబంధాలు కొనసాగిస్తూ పార్టీ బలోపేతానికి కృ షి చేయాలని నాయకులు సూచించారు. సమన్వ యంతో పనిచేస్తే సార్ కార్యక్రమాన్ని విజయ వం తం చేయడం సాధ్యమవుతుందని వారు పేర్కొ న్నారు. ఈ సమావేశంలో లంక శంకర్, కందునూరి కుమార్, ఏళ్లంకి రాజన్న, ఎగోలపు సదయ్య గౌడ్, ఎలవేని తిరుపతి, బూసరపు సంపత్, నూనె మ హేష్ పటేల్, బండారి లత, వల్స సాయికిరణ్, బుర్ర సతీష్‌గౌడ్, కొయ్యడ శ్రీకాంత్, బత్తుల చం ద్రశేఖర్, పోచంపల్లి ఈశ్వర్‌తో పాటు 17 బూత్‌ల బి ఎల్ ఎ–2లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, జూలై 22 (నినాదం) :** జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం జన్మదిన వేడుకలను మంగళవారం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి పండ్లు, స్వీట్లు పంపిణీ చేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ప్రణవ్ సహకారంతో ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద రెండవ వ్యవసాయ మార్కెట్ గా గుర్తింపు పొందిన జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ గా రైతులకు సేవ చేసే అదృష్టం దక్కడం ఆనందంగా ఉందన్నారు. తన భర్త సదానందం 22 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశాడని అందుకు గుర్తింపుగా తమకు మార్కెట్ చైర్పర్సన్ గా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అవకాశం కల్పించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతాంగానికి పెద్దపీట వేస్తుందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మార్కెట్ ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని వర్తింపజేసిన సందర్భంగా ముఖ్యమంత్రికి, మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. తన పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరిపించిన మార్కెట్ ఉద్యోగులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. అనంతరం మార్కెట్ కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ... మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం రైతుల సంక్షేమం, వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. రైతాంగ సమస్యల పరిష్కారంలో చైర్ పర్సన్ చూపుతున్న చొరవ అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేసి రైతులకు, ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ సహాయ కార్యదర్శి రాజా, సూపర్వైజర్స్ బాబా, సురేందర్, అరుణ్, ప్రదీప్, శంకర్ రెడ్డి, వీరన్న, సంపత్, గట్టయ్య పాల్గొన్నారు.

# కాక్రోజ్ లపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

కేంద్ర ప్రభుత్వ వైఖరిసరైనది కాదు. అడ్వకేట్ జగన్మోహన్



**నిర్మల్ ప్రతినిధి, జూలై 21 (నినాదం):** కాక్రోజ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో నీట్ ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ గత 22 రోజులుగా శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు దాడి చేయడం,లాఠీచార్జ్ చేయడం,ర్యాలీని అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య. ఈ ఘటనను బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) తీవ్రంగా ఖండిస్తుంది అని బిఎస్పీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ అన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, వారిపై పోలీసు బలప్రయోగానికి పాల్పడటం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం ఇది దారుణం అని జగన్ మోహన్ అన్నారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. అయినప్పటికీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకుండా, ఆందోళన చేస్తున్న విద్యార్థులను అణచివేయాలని చూడటం కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనం. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం బీజేపీ ప్రభుత్వానికి తగదు. కేంద్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థులపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించుకోవాలి. నీట్ ప్రశ్నాపత్రం లీకేజీపై నిష్పాక్షిక విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి. అలాగే నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని కేంద్ర ప్రభుత్వం వైఖరిని సరికాదని జగన్ మోహన్ విమర్శించారు.

# ట్రాక్టర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఆలకుంట సారయ్య

అంతర్గాం మండల ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కమిటీ నియామకం.

ట్రాక్టర్ యజమానుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నూతన కమిటీ ప్రతిజ్ఞ



**గోదావరిఖని జులై 21 (నినాదం):** పెద్దపల్లి జిల్లా అంతర్గాంమండ ల ట్రాక్టర్ అసోసి యేషన్ నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా నియమించారు. అసోసియేషన్ అభివృద్ధి, ట్రాక్టర్ యజమానులు మరియు రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించింది. నూతన కమిటీలో అధ్యక్షుడిగా ఆలకుంట సారయ్య, ఉపాధ్యక్షుడిగా రాపాక సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా వేముల రాజ్



కుమార్, కార్యదర్శిగా లోకిని వెంకటేష్, కోశాధికారిగా ముద్దంగుల సమ్మయ్య, నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ ట్రాక్టర్ యజమానుల సంక్షేమం, రైతులకు మెరుగైన సేవలు అందించడం, ప్రభుత్వ దృష్టికి సమస్యలను తీసుకెళ్లడం, ఐక్యతతో సంఘాన్ని బలోపే తం చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు. నియామకానికి హాజరైన సభ్యులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేస్తూ, అసోసియేషన్ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాల పై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వ సేవల నాణ్యత పెంపే లక్ష్యం

కమాన్‌పూర్ లో 1 నుండి తహసీల్దార్ కార్యాలయం సేవలు ప్రారంభించాలి

కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**మంథని, జూలై 21 (నినాదం) :** ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య తో పాటు నైపుణ్యాల పై ప్రత్యేక దృష్టి వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం కమాన్‌పూర్, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. గుండారం ఎం.పి.పి.ఎస్. పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కమాన్ పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నూతన తహసీల్దార్ కార్యాలయం, ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియ, పెంచికల్‌పేట్ గ్రామంలోని సింగరేణి భూములు, రామగిరి నూతన తహసీల్దార్ కార్యాలయం, మేడిపల్లి ఇండస్ట్రియల్ పార్క్ స్థలాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సమర్థవంతంగా, నాణ్యంగా అందించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయా లని అధికా రులను ఆదేశించారు. గుండారం ఎం.పీ.పీ.ఎస్. పాఠశాలలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారిం చాలని అన్నారు. గుండారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించిన ఆయన బోధన, విద్యార్థుల హాజరు, అందుబాటులో ఉన్న మౌలిక వసతులను పరిశీ లించి విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. కమాన్‌పూర్ మండలంలో నూతనంగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన అనంతరం, మిగిలి ఉన్న చిన్నచిన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి 2026 ఆగస్టు 1వ తేదీ నుంచి కొత్త భవనం నుంచే తహసీల్దార్ కార్యాలయ కార్యకలాపాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మండలంలో జరుగుతున్న ఎస్ఐఆర్ ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించి ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూ చించారు. ప్రతి దశను కచ్చితత్వంతో అమలు చేయాలని ఆదేశించారు. పెంచికల్‌పేట్ గ్రామంలోని సింగరేణి భూములను పరిశీలించి భూ వివాదాల పరిష్కారం కోసం అసిస్టెంట్ డైరెక్టర్ (ల్యాండ్ సర్వే) ఆధ్వర్యంలో సమగ్ర భూ సర్వే నిర్వహించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి లేబర్ రూమ్, వ్యాక్సినేషన్ విభాగాన్ని పరిశీలించారు. ఆసుపత్రి పనితీరును మెరుగుపరచడంతో పాటు ఓపీ సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని ఆరోగ్య సూచికలను నిర్దేశిత ప్రమాణాల మేరకు అమలు చేయాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. స్టాప్ డయేరియా కార్యక్రమం ఎన్‌సీడీ (నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్) కార్యక్ర మాలను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. రామగిరి మండలంలో నిర్మాణంలో ఉన్న నూతన తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని పరిశీలించి నిర్మాణ పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఆయన వెంట కమాన్ పూర్ తహసీల్దార్ వాసంతి,రామగిరి తహసీల్దార్ సుమన్ ,ఎంపీడీఓ శైలజారాణి, ఈ ఈ పంచాయతీరాజ్ అధికారి వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ లు వరలక్ష్మి, జగదీశ్,రామగిరి , తదితర అధికారులు పాల్గొన్నారు.



# దళిత బంధు లబ్దిదారుడి ఇంట్లో చాయ్ తాగిన కేటీఆర్

**మంచిర్యాల, జులై 21(నినాదం):** బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లక్షెట్టి పేట లోని రైతు సదస్సుకు బయలుదేరాడు. ఈ క్రమంలో రంగపేట గ్రామంలో దళిత బంధు లబ్దిదారుడు దాసరి రవి ఇంటికి వెళ్ళాడు. దళిత బంధు పథకం కింద కొనుగోలు చేసిన ఆవుపాలతో తయారుచేసిన టి తాగడంతో ఒక్కసారిగా అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. కాసేపు కుటుంబ సభ్యులతో ముచ్చటించాడు. కేటీఆర్ చూసేందుకు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, తెలంగాణ
22 జులై 2026

## లాఠీ దెబ్బలతో విద్యార్థుల ఉద్యమాలను ఆపలేరు

### విద్యార్థులపై లాఠీచార్జి ప్రజాస్వామ్యానికి మచ్చ

### మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ నజీర్ ఖాన్



**మహాముత్తారం, జులై 21 (నినాదం):** దేశ భవిష్యత్తుగా భావించే విద్యార్థులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను ఉపయోగించి అణచివేతకు పాల్పడుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి నజీర్ ఖాన్ ఆరోపించారు. విద్యార్థుల సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై లాఠీచార్జి చేయడం దమనకాండకు నిదర్శనమని విమర్శించారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జి ఘటనలను దేశ ప్రజలు గమనిస్తున్నారని, నిరసనలను అణచివేసే చర్యలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ప్రజల గొంతుకను పోలీసు బలగాలతో అణచివేయాలని ప్రయత్నించడం నిరంకుశ, అప్రజాస్వామిక పాలనకు నిదర్శనమని మండిపడ్డారు. విద్యార్థులపై పోలీసులు చేసిన ప్రతి లాఠీ దెబ్బకు భవిష్యత్తులో సమాధానం చెప్పాల్సిన రోజు తప్పకుండా వస్తుందని హెచ్చరించారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు, విద్యార్థులు, యువత ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య హక్కులను, విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని తెలిపారు. ప్రజా వ్యతిరేక విధానాలను కొనసాగిస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో గద్దె దించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రజలకు పిలుపునిచ్చారు.

## ఎడతెరిపిలేని వర్షం...

### నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి



**భూపాలపల్లి, జులై 21(నినాదం):** భూపాలపల్లి జిల్లాలో గత రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురియడంతో జిల్లా వ్యాప్తంగా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గత 15 రోజులుగా వర్షాలు లేకపోవడంతో పత్తి పంట వేసిన రైతులు పత్తి మొక్కలు ఎండిపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు భారీ వర్షాలు పడడం వల్ల భూపాలపల్లి సింగరేణిలోని ఓసి 2, 3,లో బొగ్గు ఉత్పత్తికి అంతరా ఏర్పడింది దీంతో సింగరేణిలో రోజుకు 6000 టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. సుమారు రెండు కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు చెబుతున్నారు. భారీ యంత్రాలు, లారీలు కదలలేని పరిస్థితిలో ఉండగా మట్టి తొలగింపు పనులు కూడా నిలిచిపోయాయి.

## రేషన్‌కార్డుల ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలి

### తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య



**భూపాలపల్లి, జులై 21 (నినాదం) :** ఈ నెలాఖరులోగా రేషన్ కార్డుల ఈ- కేవైసీ పూర్తి చేసుకోవాలి తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య.మంగళవారం భూపాలపల్లి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య మండలంలోని చౌక ధరల దుకాణాల డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, మండలంలో రేషన్ కార్డుల ఈ కేవైసీ ప్రక్రియ 80 శాతం వరకు పూర్తయిందని, మిగిలిన ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ఇందుకోసం డీలర్లు తమ పరిధిలోని రేషన్ కార్డు లబ్ధిదారులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ పూర్తి చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 31వ తేదీలోపు పూర్తి చేయని లబ్ధిదారులకు రేషన్ సరఫరా నిలిపివేయబడే అవకాశం ఉందని, అందువల్ల ప్రతి రేషన్ కార్డు సభ్యుడు వెంటనే ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో నాయబ్ తహశీల్దార్ అంజలి రెడ్డి , మండలంలోని చౌక ధరల దుకాణాల డీలర్లు పాల్గొన్నారు.

## తుర్కపల్లి మండలంలో బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**ఆలేరు, జులై 21(నినాదం):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోమంగళవారం మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, ఆలేరు నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి పలు కుటుంబాలను పరామర్శించారు. మాదాపురం గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు సిద్ధెంకి మహేష్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసుకున్న ఆమె, వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని సూచిస్తూ, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గొల్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బింగి పాండు తండ్రి బింగి లక్ష్మయ్య ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. లక్ష్మయ్య మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన ఆమె, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### పటాన్‌చెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

# విద్యార్థులకు అవగాహన

**పటాన్చెరు, జులై 21 (నినాదం):** పటాన్‌చెరువులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థుల కోసం సీక్రెట్ ఆఫ్ సక్సెస్ (విజయం యొక్క రహస్యం)" మరియు "ధ్యానం (మెడిటేషన్)"లి అంశంపై ఒక ప్రత్యేక అవగాహన మరియు ప్రేరణాత్మక సదస్సు నిర్వహించబడింది. ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం సౌజన్యంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ మోటివేషనల్ స్పీకర్, పానిపట్ జ్ఞాన్ మానస్ సరోవర్ అకాడమీ డైరెక్టర్ రాజయోగి బ్రహ్మకుమార్ భరత్ భూషణ్ భాయ్‌జీలి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా భరత్ భూషణ్ భాయ్‌జీ మాట్లాడుతూ... నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతో పాటు మానసిక ప్రశాంతత, సానుకూల దృక్పథం కలిగి ఉండటం చాలా ముఖ్యమని తెలిపారు. ధ్యానం (మెడిటేషన్) ద్వారా మానసిక ఏకాగ్రత, స్పష్టత పెరుగుతాయని, జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించడానికి సరైన వైఖరి ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు. కళాశాల లిప్రధానాచార్యులు ఆర్. వెంకటేశ్వరరావు లి మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడానికి మరియు వారిలో ఒత్తిడిని తగ్గించడానికి ఇలాంటి ప్రేరణాత్మక కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు ఈ సదస్సులో నేర్చుకున్న విషయాలను తమ దైనందిన జీవితంలో ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హిందీ లెక్చరర్ డా. ఉషాకుమారి, అధ్యాపక బృందం, బ్రహ్మకుమారీస్ ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న మోదీ ప్రభుత్వం



**సిద్ధిపేట బ్యూరో, జులై 21( నినాదం) :** ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద న్యాయం కోసం గళమెత్తిన విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం మోదీ ప్రభుత్వ నిరంకుశ పాలనకు పరాకాష్ట అని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలో మంగళవారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్మించాల్సిన విద్యార్థుల చేతుల్లో పుస్తకాలు ఉండాల్సిన చోట, వారి గొంతులను అణచివేయడానికి మోదీ ప్రభుత్వం పోలీసుల చేతుల్లో లాఠీలు పెట్టడం సిగ్గుచేటని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం లాఠీలతో సమాధానం చెప్పడం బీజేపీ ప్రభుత్వ అసలు నైజాన్ని బయటపెడుతోందని విమర్శించారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేయించేంత భయమెందుకు మోదీజీ? ప్రశ్నిస్తే లాఠీలా? న్యాయం అడిగితే అరెస్టులా? ఇదే నా ప్రజాస్వామ్యం? అంటూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో నీట్ పేపర్ లీక్ విషయంలో పూర్తిగా విఫలమైన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్‌కు బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం ఎన్ని అణచివేత చర్యలకు పాల్పడినా విద్యార్థుల పోరాట స్ఫూర్తిని, ప్రజాస్వామ్య గొంతుకలను అణచివేయలేదని అన్నారు. విద్యార్థుల హక్కుల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా నిలుస్తుందని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు.

## ఎస్ఐ మహేందర్ సస్పెన్షన్‌తో పలువురు సంబరాలు



**నెక్కొండ, జులై 21(నినాదం):** నెక్కొండ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ మహేందర్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం నెక్కొండ మండల కేంద్రంలో పలువురు మండల ప్రజలు సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంచుకుని, బాణాసంచా కాల్చి హర్షం వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.
ఎస్ఐ మహేందర్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలపై శాఖాపరంగా విచారణ చేపట్టగా, ప్రాథమికంగా ఆరోపణలకు ఆధారాలు లభించిన నేపథ్యంలో సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, విధుల నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించకుండా రాజకీయ ప్రభావానికి లోనయ్యారని, అమాయకులపై రౌడీషీట్లు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారనే ఆరోపణలు ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారితీశాయని పేర్కొన్నారు. ఇలాంటి అధికారులపై శాఖాపరంగా చర్యలు తీసుకోవడం స్వాగతించదగ్గ విషయమని వారు అన్నారు. పోలీసు వ్యవస్థ రాజకీయాలకు అతీతంగా చట్టం ప్రకారం పనిచేస్తూ ప్రతి పౌరుడికీ సమాన న్యాయం అందించాలని కోరారు. అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి ఎస్ఐ మహేందర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పోలీసు ఉన్నతాధికారులకు ఈ సందర్భంగా పలువురు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన



**దుగ్గొండి, జులై 21(నినాదం):** దుగ్గొండి మండలం మల్లిపల్లి గ్రామంలో మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు మరియు ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి (ఏఓ) గాజుల శ్యామ్ మాట్లాడుతూ, ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో సాధారణం కంటే వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. రైతులు అందుకు అనుగుణంగా సాగు ప్రణాళికలు రూపొందించుకుని, తక్కువ నీటితో పండే పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నీటి వినియోగాన్ని తగ్గించే సాగు విధానాలు, పంటల మార్పిడి, నేల తేమను కాపాడే పద్ధతులను పాటిస్తే నష్టాలను తగ్గించుకోవచ్చన్నారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు తీసుకుని ముందుకు సాగాలని రైతులకు సూచించారు. గ్రామ సర్పంచ్ ద్యాగం సుజాత సుధాకర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సూచనలను రైతులు తప్పకుండా పాటించి పరిస్థితులకు అనుగుణంగా పంటలను సాగు చేయాలని కోరారు. వర్షాభావ పరిస్థితుల్లో నీటిని పొదుపుగా వినియోగిస్తూ అధిక దిగుబడులు ఇచ్చే ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) భారతి, గ్రామ రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం




**కొడంగల్, జులై 21(నినాదం):** ముందస్తు అరెస్టు లు చేయడం అప్రజాస్వామికం అని, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, బిఆర్ ఎస్ నాయకులు ముడావత్ లక్ష్మణ్, మల్లేష్ గౌడ్, రవిగౌడ్ లు అన్నారు. ముఖ్యమంత్రి రాకతో తమను ముందస్తు అరెస్టు చేయడం అంటే దేశంలో ప్రజాస్వామ్యం ఉందా?లేదా? అంటూ ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పాలనలో ఇలాంటి అరెస్టు లతో ప్రశ్నించే గొంతుకలను మూయలేరని, అరెస్టు లను ఆపలేరని అన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ వైస్ ఎంపిపి శ్రావణ్ గౌడ్, ముస్లిం మైనారిటీ ల నాయకులు సలాం,రవీంద్రచారీ,శ్రీనివాస్ ఉన్నారు.

## జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో యువతి అదృశ్యం

### పిఎస్‌లో ఫిర్యాదు చేసిన సోదరి

**జవహర్ నగర్, జులై 21 (నినాదం):** గృహిణి అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జేజే నగర్ యాప్రాల్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదులు తెలిపిన వివరాల ప్రకారం యాప్రాల్ జేజే నగర్ ప్రాంతానికి చెందిన శ్రావణి(28) భర్త సుమంత్ తో కలిసి యాప్రాల్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. ఈనెల 16వ తేదీన సుమంత్ తన భార్యతో గొడవ పెట్టుకుని సొంత ఊరికి వెళ్ళిపోయాడు ఈనెల 19వ తేదీన ఉదయం 9 గంటలకు శ్రావణి నివాసం ఉంటున్న ఇంటికి శ్రావణి చెల్లెలు అనూష వెళ్లి చూడగా తన అక్క శ్రావణి ఇద్దరు పిల్లలు అవినాష్ యశ్వంత్ లు ఇంట్లో కనిపించలేదు. ఈ మేరకు సోదరి అనూష అక్క శ్రావణి పిల్లలు అవినాష్ యశ్వవంతుల గూర్చి చుట్టుపక్కల వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా బంధువుల ఇంట్లో వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు అనూష జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## ఢిల్లీ ఘటనను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఐ నిరసన



**అమరచింత, జులై 21, (నినాదం):** ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీ చార్జిని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం అమరచింత లోని అంబేద్కర్ విగ్రహం ముందు సిపిఐ ఆధ్వర్యంలో నాయకులు నిరసనచేపట్టారు, ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రవీందర్ మాట్లాడుతూ నీట్ ప్రశ్న పత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు, తక్షణమే ప్రధాని నరేంద్ర మోడీ స్పందించి విద్యామంత్రిని రాజీనామా చేయించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధాని మోడీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. శాంతియుతంగా విద్యార్థులు నిరసన తెలుపుతుంటే ఢిల్లీ పోలీసులు అమానుషంగా లాటి చార్జి చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు, ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు భాస్కర్ రవీందర్ శ్యాంసుందర్ లక్ష్మీనారాయణ ఎర్రన్న ఇజ్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



**భూపాలపల్లి, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం, ఓసి 3 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టులో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని సింగరేణి సంస్థ ప్రణాళిక, ప్రాజెక్టుల విభాగ డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు ఓపెన్ కాస్ట్ విభాగంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సింగరేణి సంస్థ ప్రాణాలిక ప్రాజెక్టుల విభాగ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి సింగరేణి జీఎం ఏనుగు రాకేష్ రెడ్డి గని ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొక్కల పెంపకం ద్వారా భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన, పచ్చని వాతావరణాన్ని అందించవచ్చు అని తెలిపారు. గనుల ప్రాంతాల్లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు సింగరేణి సంస్థ నిరంతరం కృషి చేస్తుందని, నాటిన ప్రతి మొక్కను సంరక్షించి వృక్షాలుగా తీర్చిదిద్దాలని పిలిపించారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

**మహదేవపూర్, జులై 21 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం ఎలికేశ్వరం లో పేకాట ఆడుతున్న నలుగురిని గేమింగ్ యాక్ట్ క్రింద అరెస్టు చేసినట్లు ఎస్సై సాంబమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు గ్రామంలో దాడులు నిర్వహించగ గ్రామానికి చెందిన పల్లె రాజన్న, చకినాల శేఖర్, లెల్ల వెంకటస్వామి, ఎమ్మడిశెట్టి రాజేందర్ లు పేకాట ఆడుతూ కనిపించారని, వారి వద్ద నుండి 2100 నగదు మరియు పేకాట ముక్కలు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వారిపై గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రజలు చట్ట విరుద్ధమైన పేకాట, జూదం మరియు ఇతర గేమింగ్ కార్యకలాపాలకు సంబంధించి 8712658116 నెంబర్ కి ఫోన్ చేసి సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నెక్కొండ ఎస్ఐ మహేందర్ సస్పెన్షన్



**నెక్కొండ , జులై 21 (నినాదం):** నెక్కొండ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మహేందర్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేతా రెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్ఐపై వచ్చిన అవినీతి ఆరోపణలపై శాఖాపరమైన విచారణ నిర్వహించగా, ఆరోపణలు ప్రాథమికంగా నిజమని తేలిన నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. విచారణలో విధుల నిర్వహణలో పక్షపాత ధోరణి ప్రదర్శించడం, రాజకీయ ప్రభావానికి లోనై వ్యవహరించడం, కొందరు అమాయకులపై రౌడీషీట్లు నమోదు చేయడం వంటి ఆరోపణలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎస్ఐ మహేందర్‌ను సస్పెండ్ చేస్తూ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఘటన పోలీసు శాఖలో చర్చనీయాంశంగా మారింది. స్థానిక ప్రజలు పోలీసు అధికారులు రాజకీయాలకు అతీతంగా, చట్టం ముందు అందరూ సమానులనే సూత్రాన్ని పాటిస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని కోరుతున్నారు. నెక్కొండలో ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

బుధవారం : తెలంగాణ
22 జూలై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## పుట్టినరోజున మొక్కలు నాటి స్వామివారిని దర్శించుకున్న సాంబశివరెడ్డి

**ములుగు ప్రతినిధి, జులై 21 (నినాదం):**
పుట్టినరోజు సందర్భంగా ప్రతి పౌరుడు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాసిరెడ్డి సాంబశివరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం తన జన్మదినం సందర్భంగా మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలోని వికాస్ అగ్రి ఫౌండేషన్ కార్యాలయ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క "మొక్కలు నాటండి - మొక్కులు చెల్లించుకోండి" అనే పిలుపుతో స్ఫూర్తి పొంది ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. పచ్చని చెట్లు అంతరించిపోవడం వల్ల "ఎల్ నినో" వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నా యని, వాటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని చెట్లుగా పెంచాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ సందర్భంగా వికాస్ ఫర్టిలైజర్స్ అగ్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూసా రాన్ని పెంచే "వర్షాకాలం వరాలు" పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం సాంబ శివరెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో అభిమానుల మధ్య ఘనంగా నిర్వహిం చారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. చివరగా సాంబశివరెడ్డి కుటుంబ సమేతంగా మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్డి పూర్ణ ప్రసాద్, షేక్ పాషా, చెట్టుపల్లి తిరుపతిరావు, దేగల శివాజీ తదితరులు పాల్గొన్నారు.



## చోరీ కేసులో నిందితుడు అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

**ఖమ్మం, జులై 21(నినాదం ):**
ప్రజలు ఇల్లు విడిచి బయటి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా పరుగు నివాస దార్లకు తప్పనిసరిగా సమాచారం ఇస్తే ఆ నివాసంపై వారు నిగ పెట్టే అవకాశం ఉంటుందని ఖానాపురం హవేలీ సిఐ భాను ప్రకాష్ అన్నారు. మంగళవారం పలు చోరీలకు పాల్పడిన వ్యక్తిని అదుపులో తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిందితుడు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో తాళం వేసి ఉన్న ఇళ్లను ముందుగానే గుర్తించి, వాటి లొకేషన్‌ను తన సెల్‌ఫోన్‌లో సేవ్ చేసుకొని, రాత్రి సమయంలో రుద్రంకోట లోని ఓ ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు ఇతర విలువైన వస్తువులను చోరీ చేసిన కేసులో నిందితుడు లంజపల్లి శేఖర్ ఏ టోనీ (31), ఆటో డ్రైవర్, నివాసం చర్చి కాంపౌండ్, ఖమ్మం, స్వస్థలం ముత్తారం గ్రామం, ముదిగొండ మండలం ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు ఇన్స్పెక్టర్ భానుప్రకాష్ తెలిపారు. దొంగతనాలకు ఉపయెగించే 04 ఖూా 6914 నంబరు గల బజాజ్ డీజిల్ ఆటోను, 31.263 గ్రాముల బంగారు స్వాతిహారం, 9.530 గ్రాముల బంగారు జూకాలు, మాటీలు, ఒక మోట రోలా ఆండ్రాయిడ్ సెల్‌ఫోన్, ఒక వివో సెల్‌ఫోన్, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితుడు గతంలో ఖమ్మం అర్బన్, కొనిజర్ల, చింతకాని, రఘునాథపాలెం తదితర ప్రాంతాల్లో జరిగిన పలు ఇంటి దొంగతనాలు మరియు గొలుసు లాక్కెళ్లిన కేసుల్లో కూడా తన ప్రమేయం ఉన్నట్లు అంగీకరించాడని,నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరచడం జరిగినదని తెలిపారు. ప్రజలు తమ ఇళ్లను విడిచి బయటకు వెళ్లే సమ యంలో తలుపులకు నాణ్యమైన తాళాలు వేయడం, సమీప బంధువులు లేదా పొరుగు వారికి సమాచారం ఇవ్వడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వంటి భద్రతా చర్యలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బందులు సుధాకర్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.





## "సర్" ఫారాల నమోదులో విశేష కృషి చేసిన బిఎల్ఓ, బిఎల్ఏలను అభినందించిన వీరారెడ్డి నరేందర్ రెడ్డి.

**కుత్బుల్లాపూర్, జూలై 21 (నినాదం)**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల 132వ డివిజన్ బూత్ నెం. 516లో సర్ ఫారాల నమోదు కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహిస్తూ ఓటర్లకు అవగాహన కల్పించి, నమోదు ప్రక్రియను వేగవంతం చేసిన బి ఎల్ ఓ కొత్తపేట బాల పోచయ్య, బిఎల్ఎ జి.ఎస్. రమణా రావును టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరారెడ్డి నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బూత్‌లో మొత్తం 1,380 మంది ఓటర్లలో 991 మంది "సర్" ఫారాల నమోదు పూర్తి చేయడం, సుమారు 70 శాతం లక్ష్యాన్ని సాధించడం అభినందనీ యమని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియలో బిఎల్ఓ, బిఎల్ఎ లు కీలక పాత్ర పోషిస్తు న్నారని, వారి సేవలు ప్రజాస్వామ్య పరిరక్షణకు ఎంతో విలువైనవని అన్నారు. ఇదే స్ఫూర్తితో మిగిలిన ఫారమ్‌ల నమోదును కూడా వేగంగా పూర్తి చేసి ఆగస్టు 3వ తేదీలోపు 100 శాతం లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు.జీడిమెట్ల 132వ డివిజన్‌లోని అన్ని బూత్‌లలో డిఎల్ఓ, బిఎల్ఏలు ఇదే విధమైన సమన్వయంతో పనిచేసి ప్రతి ఓటరు ఎస్ ఐ ఆర్ నమోదు పూర్తి చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇల్లందు - బొమ్మనపల్లి మార్గంలో ట్రాఫిక్ డైవర్షన్ ఎత్తివేత

### నేటి ఉదయం నుంచి వాహనాల రాకపోకలకు అనుమతి



**లక్ష్మీదేవిపల్లి జూలై 21 (నినాదం):**
ఇల్లందు క్రాస్ నుండి బొమ్మనపల్లి క్రాస్ మధ్యలోని లోతువాగు గ్రామం వద్ద జాతీయ రహదారి (ఎన్హెచ్-930పి)పై ఉన్న ఓవర్ బ్రిడ్జికి చేపట్టిన మరమ్మతు పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలో అమలులో ఉన్న ట్రాఫిక్ డైవర్షన్ ఆంక్షలను బుధవారం ఉదయం 8 గంటల నుండి ఎత్తివేస్తున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. బుధవారం ఉదయం నుంచి వాహనాలు యథావిధిగా ఓవర్ బ్రిడ్జి మీదుగా రాకపోకలు సాగించవచ్చని ఆయన పేర్కొన్నారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ, సూచిక బోర్డులు మరియు ట్రాఫిక్ పోలీసుల సూచనలను అనుసరించాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల సహకారంతో మరమ్మతు పనులు సజావుగా పూర్తయ్యాయని, భవిష్యత్తులో కూడా ట్రాఫిక్ నిర్వహణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా మరమత్తు పనులను పూర్తి చేయడంపై జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సంబంధిత అధికారులను, ఇంజినీరింగ్ సిబ్బందిని మరియు పోలీసు అధికారులను అభినందించారు.

## అధికారంలో ఉన్నప్పుడు రైతులు కనబడలేదా కేటీఆర్


### కొండగట్టు బాధితులను ఎందుకు పరామర్శించలేదు.? మంత్రి అడ్లూరి

**ధర్మారం జులై 21 (నినాదం)**
అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్‌కు గాని తండ్రి కెసిఆర్ కు గాని రైతులు గుర్తు రాలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు ఈరోజు మండలంలోని నంది మేడారం, రచ్చపల్లి గ్రామంలో మంత్రి పర్యటించి ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన సందర్భంలో మాట్లాడారు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు రైతు సమస్యలను పట్టించుకోలేదని అధికారం దూరమైన సందర్భంగా కేటీఆర్ రైతుల పరామర్శ పేరిట డ్రామాలు ఆడుతున్నారని అన్నారు కొండగట్టు బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలను నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎందుకు పరామర్శించలేదని మంత్రి ప్రశ్నించారు ఒకవైపు ఎల్ నేను ప్రభావంతో వర్షాలు లేక రైతాంగం ఇబ్బంది పడుతుంటే వారికి అండగా ఉండి మన ధైర్యాన్ని కల్పించాల్సిన బాధ్యతను మరచి ప్రతిపక్ష నాయకుడు వివరిస్తున్న తీరు ఇదేనా అని మంత్రి మండిపడ్డారు. నంది మేడారం రిజర్వాయర్ నిర్మాణ సమయంలో గ్రామస్తులకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని నాటి మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట ఇచ్చి ఎందుకు తప్పని ఇచ్చిన ప్రతి హామీని నేను నెరవేరుస్తున్నానని ఈ సందర్భంగా అన్నారు.



## కార్యదర్శుల పనితీరుతో
# సంబంధం లేదు...

### నెలకు 30 నుంచి 60 వేల పారితోషకమే టార్గెట్.. ఇదే శంకర్ దాదా ఎంబిబిఎస్ స్టైల్




**ఇల్లందు,జులై 21, (నినాదం) :**
మండలంలో పంచాయతీ కార్యదర్శుల పనితీరు గాడి తప్పుతున్న దాన్ని సరి చేయాల్సిన అధికారి ఇవన్నీ పట్టించుకోకుండా తన నెలవారి పారితోషకం వస్తుందా లేదా అన్న లక్ష్యంతోనే పని చేస్తున్నారే తప్ప వారు ఎక్కడ పని చేసినా ఎప్పుడు వచ్చిన ఏ పనులు చేసినా ప్రజలకు అందుబాటులో ఉన్నా లేకపోయినా తనకు అవసరం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారని దీన్ని అలుసుగా చేసుకొని కార్యదర్శులు ఇష్టా రీతిలో విధులకు హాజరవుతున్నట్లు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఏ రోజు కూడా సంబంధిత అధికారులు కార్యదర్శిల పనితీరుపై పర్యవేక్షించక పోవడం ఎందుకు నిదర్శనం. కనీసం వీరు ఏ సమయానికి వస్తున్నారు ఎక్కడ పని చేస్తున్నారు ఎప్పుడు వెళ్తున్నారు అనేది కూడా పరిశీలించని అధికారులు ఎందుకంటే వీరు కూడా సమయానికి రారు కాబట్టి.

**నెల వారి పారితోషకం పైనే టార్గెట్...**
కార్యదర్శులు పనిచేసిన పని చేయకపోయినా సమయానికి వచ్చినా రాకపోయినా కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉందా లేకపోయినా శంకర్ దాదాకు సంబంధం లేదు ఆయనకు సంబంధించిన నెలవారీ పారితోషకం టార్గెట్ జేబులోకి వచ్చిందా రాలేదా అనేది ఆయన లక్ష్యం. ఒక్కో పంచాయతీ కార్యదర్శి నుంచి కార్యాలయ ఖర్చులు అధికారుల ఖర్చులు ప్రయాణ ఖర్చులు సమావేశ ఖర్చులు ఇలా పలు రకాల ఖర్చుల పేరిటన ఒక్కొక్కరి నుంచి ప్రతి నెల 1000 నుంచి రెండు రూపాయలు వసూలు చేయడమే శంకర్ దాదా స్టైల్. అంటే దాదాపుగా నెలకు రూ 30 నుంచి రూ,60 వేలు అన్న మాట. ఇది కచ్చితంగా చెల్లించాల్సిందే ఇది దాదా రూల్. ఈ నెల వారి పారితోషకంలో తేడాలు వస్తే స్వయంగా ఆయన రంగంలోకి దిగుతారట. చెల్లింపులు సక్రమంగా జరిగితే ఇక కార్యదర్శిలు ఎక్కడ ఉన్నా ఎలా పనిచేసిన ఎటు పోయిన వారిని వెనుకేసుకురావటమే పనిగా పెట్టుకున్నట్లు మండలంలోని 29 పంచాయతీల సర్పంచులు ప్రజలు శంకర్ దాదా పనితీరుపైన కార్యదర్శుల సమయపాలన వ్యవహార శైలి పైన చర్చించుకుంటున్నారు. కార్యదర్శులు చేసే కాంట్రాక్టు పనుల్లో సైతం దాదాపు వాటా ఉన్నట్లు వాపోతున్నారు. దీనిపై ఉన్నతాధికారులు తక్షణమే పర్యవేక్షణ పరిశీలన చేపట్టి ప్రజలకు కార్యదర్శులు అందుబాటులో ఉండటంతో పాటు స్థానికంగా ఉండే విధంగా సమయపాలన పాటించే విధంగా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## పారిశుధ్య కార్మికులకు న్యాయం చేయాలి..

**పాలేరు జూలై 21( నినాదం)**
నేలకొండపల్లి,గ్రామాల పరిశుభ్రత కోసం రేయింబవళ్లు శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికులను వెంటనే ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని బీజేపీ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు.మంగళవారం నేలకొండపల్లిలో పారిశుధ్య కార్మికులు తమ సమస్యలతో పాగర్తి సుధాకర్ ని కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికుల్లో ఎక్కువ మంది దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారు. వారు సమాజానికి చేస్తున్న సేవ అంతా ఇంతా కాదు. కానీ వారికి ఇస్తున్న వేతనాలు మాత్రం చాలీ చాలడం లేదు" అని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి కనీస వేతనంతో పాటు ఉద్యోగ భద్రత, పి ఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు."పారిశుధ్య కార్మికుల డిమాండ్ల సాధన కోసం బీజేపీ నేలకొండపల్లి మండల కమిటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. వారి హక్కుల కోసం చివరి వరకు పోరాడతాం" అని సుధాకర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు షేక్ రహమతుల్లా, పి. బాబు, జిల్లపల్లి వీరబాబు, బీజేపీ నాయకులు సయ్యద్ మోహినుద్దీన్, జెల్లా సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## 23న మధ్యాహ్న భోజన వంట బంద్

### ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఎంఈఓకు వినతి

**గుండాల,జూలై 21(నినాదం):**
తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) పార్వతి కి మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం జూలై 23న జిల్లా కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చామని తెలిపారు. జూలై 23న గుండాల మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన వంట కార్యక్రమాన్ని బహిష్కరిస్తామని, అందువల్ల విద్యార్థులకు ప్రత్యామ్నాయంగా మధ్యాహ్న భోజనం అందేలా తగిన ఏర్పాట్లు చేయాలని ఎంఈఓను కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ మండల కార్యదర్శి నజ్మ, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వజ్జ సుశీల, జిల్లా కమిటీ సభ్యురాలు పాయం సారమ్మ, కుమారి, శారద, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## తాడిచెర్ల కోల్ బ్లాక్-1 ఓపెన్ కాస్ట్ మైన్‌ను సందర్శించిన టీజీజెన్‌కో డైరెక్టర్

**మల్హార్, జూలై 21 (నినాదం):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండలంలోని తాడిచెర్ల కోల్ బ్లాక్-1 ఓపెన్ కాస్ట్ మైన్‌ను టీజీజెన్‌కో కోల్ ఁ లాజిస్టిక్స్ డైరెక్టర్ బి. నాగయ్య మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా టీజీజెన్‌కో జనరల్ మేనేజర్ పి. మోహన్ రావు, కేటీపీపీ చీఫ్ ఇంజనీర్ (ాడవీ)తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఆయన వెంట ఉన్నారు.మైన్ సీనియర్ అధికారులు గని ప్రస్తుత స్థితిగతులు, బొగ్గు ఉత్పత్తి, నిర్వహణ విధానాలు, భవిష్యత్ కార్యా చరణపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. అనం తరం అధికారులు వ్యూ పాయింట్ నుంచి గనిని పరిశీలించి, ఉత్పత్తి సామర్థ్యాన్ని మరింత పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.గని కార్యకలాపాల్లో భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ఉత్పత్తి లక్ష్యాలను సాధించే దిశగా సమన్వయంతో పనిచే యాలని డైరెక్టర్ బి. నాగయ్య అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో మైన్‌కు చెందిన పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



# విద్యార్థులపై లాఠీచార్జి అమానుషం

**వైరా, జూలై 21 (నినాదం):**
నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం సీపీఐ(ఎం) వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జీ చేయడాన్ని ఖండిస్తూ స్థానిక రింగ్ రోడ్డు సెంటర్ లో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం, సుంకర సుధాకర్ మాట్లాడుతూ న్యాయం కోసం శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థుల గొంతును అణిచివేసేందుకు పోలీసులు లాఠీచార్జీ చేయడం, భాష్పవాయు గోళాలు ప్రయోగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రశ్నించిన వారిపై కేంద్ర ప్రభుత్వం దమనకాండకు పాల్పడుతుందని విమర్శించారు. నీట్ ప్రశ్న పత్రాలు లీక్ వలన 22లక్షల మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యాయని, ఒత్తిడి తట్టుకోలేక 21 మంది విద్యార్థులు ఆత్మహత్యకు సైతం పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన వారికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. న్యాయం కోసం దేశ యువత రోడ్ల మీదికి వచ్చి ఆందోళన చేస్తుంటే ప్రధాని మోడీ మౌనం వహించటం శోచనీయమని, ప్రధాని మోడీ మౌనం దేశానికి ప్రమాదకరమని, ఇప్పటికైనా విద్యార్థులతో చర్చించి వారికి న్యాయం చేయాలని, విద్యార్థులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) నాయకులు బాణాల శ్రీనివాసరావు, తూము సుధాకర్, తోట నాగేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, గుడిమెట్ల రజిత, కొంగర సుధాకర్, గుడిమెట్ల మోహన్ రావు, షేక్ నాగుల్ పాషా, తోట కృష్ణవేణి, ద్రోణాదుల నాగేశ్వరరావు, యనమద్ది రామకృష్ణ, ఓర్సు సీతారాములు, మల్లెంపాటి ప్రసాదరావు, రామారావు, పారుపల్లి శ్రీనాథ్ బాబు, మాడపాటి వెంకటేశ్వరరావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, చావా కళావతి, అమరనేని కృష్ణ, బైరవ వెంకటేశ్వరరావు, మామిళ్ళ సుగుణ తదితరులు పాల్గొన్నారు.



**జమ్మికుంట :** ఢిల్లీలో నిరసనకారులపై లాఠీచార్జి, దౌర్జన్య కాండను నిరసిస్తూ జమ్మికుంట మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తాలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం విద్యార్థి,నిరుద్యోగుల పట్ల వ్యవహరిస్తున్న తీరుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున ఉద్యమిస్తున్నారని అన్నారు. ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా పోరాడుతున్న విద్యార్థులు, యువతపై పోలీసులు టియర్ గ్యాస్, వాటర్ కెనాన్లు ప్రయోగించి, లాఠీచార్జ్ చేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. ప్రశ్నపత్రాల లీకేజీలకు బాధ్యత వహిస్తూ తన కేబినెట్‌లోని మంత్రిని కూడా రాజీనామా చేయించలేని దుస్థితిలో ప్రధానమంత్రి ఉన్నారని విమర్శించారు. పేపర్ లీకేజీల వల్ల 21 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుని, ప్రాణాలు కోల్పోయినా కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నాయకత్వం స్పందించకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ప్రతి అంశాన్ని రాజకీయాలు చేసే బీజేపీ నాయకులు ప్రశ్న పత్రాల లీకేజీలో ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. రాష్ట్రాల హక్కులను దెబ్బతీస్తున్న చీూను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు, ఎంపీలు పేపర్ లీకేజీలపై విద్యార్థుల భవిష్యత్తుపై ఎందుకు స్పందించడం లేదని విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీతో లక్షలాది మంది విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టిన కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలన్నారు. విద్యార్థులపై జరిగిన నిరంకుశ దమనకాండకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పూర్తి బాధ్యత వహించాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పోలీసు బూట్ల కింద నలిపివేసే ప్రతి ప్రయత్నాన్ని దేశ ప్రజలు, విద్యార్థులు, యువజనులు ఐక్యంగా తిప్పికొడతారన్నారు. సిపిఎం పార్టీ విద్యార్థులు, యువజనుల న్యాయమైన ఉద్యమానికి తన సంపూర్ణ సంఘీభావాన్ని ప్రకటిస్తోందన్నారు. దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్య, లౌకిక, ప్రగతిశీల శక్తులన్నీ విద్యార్థుల ఉద్యమానికి అండగా నిలబడి ఫాసిస్టు దమనకాండను ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జక్కుల రమేష్ యాదవ్, మండల కమిటీ సభ్యులు దండిగారి సతీష్, గడ్డం శోభన్, మారేపల్లి కిరణ్, సిరికొండ పోచయ్య, వేషాల రమేష్, పుల్ల కరుణాకర్, నిమ్మల నాగరాజు, పుల్ల నరేష్, నిమ్మల నాగరాజు, కేసాని రమేష్, ఉడుత నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**చేవెళ్ల :** నీట్ పేపర్ లీకేజీలకు బాధ్యతగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలన్న డిమాండ్‌పై ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద నిరవధిక నిరసన దీక్ష చేపట్టిన ప్రముఖ పర్యావరణ ఉద్యమ కారుడు సోనమ్ వాంగ్ చుక్ దీక్షా భగ్నానికి పోలీసులు మద్దతుదారులపై లాఠీ ఝులిపించడం హేయమైన చర్య అని సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు, ఇన్సాఫ్ జిల్లా అధ్యక్షులు మక్బూల్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ..ఢిల్లీ పోలీసులు దీక్షా శిబిరంపై పొద్దుపొద్దున వందలాదిగా వాటర్ క్యాన్లు, రబ్బరు బుల్లెట్లను వెంటతెచ్చుకొని తాము ప్రభుత్వ వైద్యులమంటూ విరుచుకుపడి కదల్లేని స్థితిలో ఉన్న వాంగ్ చుక్‌ను బలవంతంగా అస్పత్రికి తరలించడం దుర్మార్గమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ కనుసన్నల్లోనే ఢిల్లీ పోలీసులు యాక్ట్ చేసినట్లు తెలుస్తోందని ఆరోపించారు. పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా విఫలం చెందిందని ధ్వజమెత్తారు..



**నర్సంపేట :** ఢిల్లీలో శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై పోలీసుల చర్యలను ఖండిస్తూ నర్సంపేటలో తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద మంగళవారం పీడీఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు గుర్రం అజయ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పైసా గణేష్, బీఆర్ఎస్వీ నర్సంపేట డివిజన్ కన్వీనర్ సదిరం వినయ్ మాట్లాడుతూ, నీట్ పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ ఘటనపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనలను అణిచివేసే ప్రయత్నంలో భాగం గా ఢిల్లీలో నిరసన కార్యక్రమాలపై లాఠీ చార్జి, టియర్ గ్యాస్, రబ్బరు బుల్లెట్లు, వాటర్ క్యానన్లు ఉపయోగించి దాడులు చేయ డం ప్రజాస్వామ్య విరుద్ధమని విమర్శిం చారు. ఈ ఘటనల్లో పలువురు విద్యార్థులు, తల్లిదం డ్రులు, ఉద్యమ కారులు గాయపడగా, అనేక మందిని అరెస్టు చేసి తప్పుడు కేసులు నమోదు చేయడం ఖండనీ యమన్నారు. ఢిల్లీలో విద్యార్థులకు సంఘీభా వంగా తెలంగాణలో నిర్వహించిన నిరసనల సందర్భంగా విద్యార్థి నాయకులను అరెస్టు చేయడం కూడా సరైన చర్య కాదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకుని, అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎ స్ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ, బీఆర్ఎస్వీ నాయకులు ప్రశాంత్, కిరణ్, వంశీ, రఘు, ప్రమోద్, రవి, సన్నీ, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.





బుధవారం । తెలంగాణ
22 జూలై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

# 23వ వార్డుకు ఇన్చార్జిలు ఎవరూ లేరు..

- కౌన్సిలర్ అందుబాటులో లేకపోతే వార్డ అధికారితో పనులు చేపిస్తాం
- కమిషనర్ సందీప్



**ఇల్లందు, జులై 21,(నినాదం):** పట్టణంలోని 23వ వార్డు కౌన్సిలర్ అందుబాటు లేకపోవడంతో వార్డు ప్రజలు వార్డులో ఎదుర్కొంటున్న సమస్యలను మున్సిపల్ కమిషనర్ కి మంగళవారం వినతి పత్రం అందజేస్తూ సమస్యలను వినతి పత్రం రూపంలో తెలియజేశారు. అనంతరం వార్డు ప్రజలు మాట్లాడుతూ, 23వ వార్డు కౌన్సిలర్ గా గెలిచిన కొండపల్లి సరిత గెలిచిన నాటి నుంచి నేటి వరకు మా 23వ వార్డు ప్రజలకు అందుబాటులో లేదని దీంతో వార్డులో పారిశు ద్ధ్యం వీధిలైట్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అధికారికంగా జరిగే పట్టణ సభలు ఎవరికి నచ్చిన ప్రాంతాల్లో వారు నిర్వహించుకోవడంతో పాటు పాలన కొంటుపడిందని, వారానికి ఒక వ్యక్తి వచ్చి తామే ఇక్కడ ఇన్చార్జి కౌన్సిలర్లను, వార్డ్ ఇన్చార్జిలం అంటూ చెప్పుకుంటూ తిరగడమే కాకుండా వార్డు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవి మంజూరు కావాలన్నా మేము ఇంచార్జిలం చెప్తేనే మంజూరు అవుతాయంటూ మాయమాటలు చెబుతున్నారని కమిషనర్ కి విన్నవించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో పిచ్చి మొక్కలు పెరిగి దోమలు విజృంభిస్తున్నాయని డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండిపోయాయని వీధిలైట్లు సక్రమంగా వెలగడం లేదని ఎక్కడ చూసినా చెత్త కుప్పలు తిప్పలుగా కనిపిస్తుందని కమిషనర్ కి వివరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ సందీప్ మాట్లాడుతూ, ఇంచార్జ్ వ్యవస్థలంటూ ఏవి ఉండవని, కౌన్సిలర్ అందుబాటులో లేకపోతే మున్సిపల్ కార్యాలయానికి సంబంధించిన సిబ్బందిని వార్డు అధికారిగా నియమించడం జరుగుతుందని ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న స్థానికంగా పారిశుధ్య ఇతర ఇతర సమస్యలు ఉంటే నేరుగా మున్సిపల్ కార్యాలయం నుండి నియమించిన వార్డు అధికారి నాగేశ్వరరావుకి తెలియజేస్తూ సమస్యలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. వార్డు అధికారికి సాధ్యం కానీ సమస్యలే ఏమైనా ఉంటే నేరుగా తన వద్దకు రావచ్చని తెలిపారు. ఇది ఇలా ఉండగా కార్యాలయంలో ఉన్న మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మీ కిరణ్ సైతం కలిసి వార్డు సమస్యలను కౌన్సిలర్ అందుబాటులో లేకపోవడం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను ఆమెకు తెలియజేశారు. దీని పై స్పందించిన చైర్ పర్సన్ త్వరలో ఎమ్మెల్యే కోరం కనకయ్య సమక్షంలో సమీక్ష సమావేశం ఉందని ఈ సమావేశంలో 23 వ వార్డు కౌన్సిలర్ అందుబాటులో లేకపోవడం, అ వార్డులో నెల కొన్న పరిస్థితులను తెలియజేసి సమస్య పరిష్కారశీ కోసాం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ వినతి పత్రం అందజేసిన వారిలో ఉడత ఐలయ్య, ఉర్సు రామకృష్ణ, ఆడెపు దామోదర్, జూపాక సుమంత్, కొండ జనార్దన్ రాజులు ఉన్నారు.



## ఆదివాసి గిరిజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**కాటారం, జూలై 21 (నినాదం):** కాటారం మండలం నస్తురుపల్లి గ్రామంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో నూతన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. సంఘం నాయకుడు తైనేని సతీష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ కమిటీని ప్రకటించారు. గ్రామ అధ్యక్షుడిగా సూదుల మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా గావిడి సురేష్, ఉపాధ్యక్షుడిగా మొల్లు సరిన్, సహాయ కార్యదర్శిగా గావిడి సమ్మయ్య, సోషల్ మీడి యా బాధ్యులుగా చిడం అశోక్, కాయిత శ్రావణ్ ఎన్నిక య్యారు. కమిటీ సభ్యులుగా సూదుల వెంకటయ్య, కుడిమేత రవి, గడ్డం సురేందర్, ముత్తయ్య, గావిడి మహేష్, గురు సింగ సంపత్, కాల్నేని సంతోష్, బద్ది బుజ్జక్క, కాగిత పద్మల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం పట్టివేత

**అమరచింత, జూలై 21, (నినాదం):** అమరచింత మండలం సింగంపేట గ్రామ శివారులోని సర్వే నబర్ 14 వ్యవసాయ భూమి యజమాని బీఆర్ఎస్ నాయ కుడు రఘు పశువుల కొట్టంలో 623 కిలోల అక్రమ రేషన్ బియ్యాన్ని మంగళవారం సాయంత్రం అమరచింత ఎస్సై స్వాతి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కట్టుబడి బియ్యం పై విచారణ చేయగా మూలమల్ల గ్రామానికి చెందిన వల్లరి సవరన్న అనే వ్యక్తి ఈ బియ్యాన్ని అక్కడ దాచి పెట్టారని విచారణలో తేలిందన్నారు. పట్టుబడిన బియ్యాన్ని స్వాధీనం చేసుకుని నిందితుడు సవరన్న పై కేసు నమోదు చేసి జిల్లా పౌరసరఫరాల అధికారులకు అప్పజెప్పినట్లు తెలిపారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి.. నలుగురు అరెస్ట్

**భీమదేవరపల్లి జూలై 21 (నినాదం):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారంతో పోలీసులు మంగళవారం పేకాట శిబిరంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా, మాడుగుల అలెగ్జాండర్ అక్కడి నుంచి పరారయ్యాడని, మిగిలిన నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. అరెస్టైన వారిని మాడుగుల ప్రసాద్, మాడుగుల కృష్ణ, గునుకుంట్ల రాజయ్య, మాడుగుల బిషప్‌లుగా గుర్తించారు. వారి వద్ద నుంచి రూ.1,480 నగదు, ఐదు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసు నమోదు చేసినట్లు ముల్కనూర్ పోలీసులు వెల్లడించారు.

## 6 లక్షల సొంత డబ్బుతో పోచమ్మ దేవాలయ నిర్మాణం

**కల్వకుర్తి జులై 21 (నినాదం)** తలకొండ పల్లి మండలంలోని పడకల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ పోచమ్మ గుడి నిర్మాణాన్ని స్థానిక నాయకులు ఆలయ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించిన గ్రామ సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత సర్పంచ్ ఎన్నికలో ప్రజలకు ఈచ్చిన హామీ మేరకు గ్రామ దేవత శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి తన సొంత డబ్బు సుమారు 6 లక్షల రూపాయల ఖర్చుతో దేవాలయ నిర్మాణశీ చేపట్టడం జరుగుతుంది అని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు పడకల్ గ్రామ ప్రజలు తమ పై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పోరాడుతానని అన్నారు.అమ్మ వారి దేవాలయ నిర్మాణం తన బాధ్యత గా భావించి ముందుకు రావడం జరిగింది అన్నారు.6 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న గుడి పటిష్టమైన పునాదులతో అందమైన గోపురం భక్తులు సేద తీరడానికి విశాల మైన ప్రాంగణం ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు ఆలయ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నవి అని త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తి చేసి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి తెలిపారు సర్పంచ్ ఎన్నికలో ఇచ్చిన మాట ప్రకారం శ్రీ పోచమ్మ దేవాలయ నిర్మాణం చేయిస్తున్న సర్పంచ్ డోకూరి సునీత ప్రభాకర్ రెడ్డి కుటుంబం పై అమ్మ వారి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని వారికి గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



ప్రజా సమస్యలను పరిష్కరించుకుంటూ

# పార్టీని మరింత బలోపేతం చేయాలి

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు తిప్పని గిరిధర్ రెడ్డిలను సన్మానించిన ఎమ్మెల్యే



**చేవెళ్ల జులై 21(నినాదం):** కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడిగా బి. శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన తిప్పని గిరిధర్ రెడ్డిలను మంగళవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలె యాదయ్య ఘనంగా సన్మానించారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసి, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని ఎమ్మెల్యే సూచించారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామా నికి తీసుకెళ్లి, కార్యకర్తలను సమన్వ యం చేసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ అధిష్ఠానం మీపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిం దన్నారు. నాయకులు, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలన్నారు. కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక అని అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేలా చూడాల్సిన బాధ్యత మీపై ఉంద న్నారు. లినూతన మున్సిపల్ అధ్యక్షుడు బి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడు తూ... తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి, ఎమ్మెల్యే కాలె యాదయ్యకు రుణపడి ఉంటామని, పార్టీ బలోపేతానికి అంకిత భావంతో పనిచేస్తూ ప్రతి కార్యకర్తను కలుపుకొని పని చేస్తామని స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన పార్టీ అధ్యక్షులను ప్రజాప్రతినిధులు, మున్సిపల్, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ కాసుల రాముగౌడ్, సొసైటీ చైర్మెన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, మాజీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, కౌన్సిలర్లు శైలజాఆగిరెడ్డి, దావల్ గారి గోపాల్ రెడ్డి, ఫైండ్ల మధుసూదన్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచులు రెడ్డిశెట్టి మధుసూదన్ గుప్త, పడాల ప్రభాకర్, ముత్తంగి రాజశేఖర్, మాజీ ఎంపీటీసీ గుండాల రాములు, బక్కరెడ్డి రవీందర్ రెడ్డి, ఎల్లయ్య, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనార్ధన్, మాజీ సర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మద్దెల చింటూ, అత్తెల్లి రవీందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, అబ్దుల్ గనీ, రవీందర్, తాజోద్దీన్, శ్రీనివాస్,సాయికుమార్ తదితరులు ఉన్నారు.

# అర కొర వర్షానికే దోమల దండయాత్ర..!

**మండల ప్రజల్లో ఆందోళన**
**వ్యాధులు ప్రబలకముందే గ్రామపంచాయతీలు అప్రమత్తం కావాలి**
**బ్లీచింగ్, ఫాగింగ్ చేపట్టాలని గ్రామస్థుల విజ్ఞప్తి**



**అశ్వాపురం, జులై 21(నినాదం):** అశ్వాపురం మండల వ్యాప్తంగా ఇటీవల కురుస్తున్న అర కొర వర్షాలకు గ్రామాల్లో దోమల బెడద రోజురోజుకు పెరుగుతోంది. కొద్దిపాటి వర్షం కురిసినా రహదారుల పక్కన, కాలువల్లో, గుంతల్లో, ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో దోమల ఉధృతి అధికంగా ఉండడంతో చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు ఎక్కువగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో అనేక చోట్ల మురుగు కాలువలు సరిగా శుభ్రం చేయకపోవడం, చెత్తాచెదారం పేరుకుపోవడం, నీరు నిల్వ ఉండడం వంటి కారణాలతో దోమలు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల పరిధిలోని కాలనీలు, వీధులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాలు, మార్కెట్ ప్రాంతాలు, నీటి నిల్వ ప్రాంతాల్లో తక్షణమే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ముఖ్యంగా నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం,కాలువలను శుభ్రం చేయించడం, మురుగు నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవడం, అవసరమైతే దోమల నివారణ కోసం ఫాగింగ్ (దోమల మందు పిచికారీ) నిర్వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామపంచాయతీ పాలకవర్గాలు, కార్యదర్శులు, పారిశుద్ధ్య సిబ్బంది ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని కోరుతున్నారు. ప్రతి గ్రామంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించడం, నిల్వ నీటిని తొలగించడం, డ్రెయినేజీ వ్యవస్థను శు భ్రపరచడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.అదేవిధంగా ప్రజలు కూడా తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కొబ్బరి చిప్పలు, పాత టైర్లు, ప్లాస్టిక్ డబ్బాలు, కూలర్లు, నీటి ట్యాంకులు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, రాత్రి వేళల్లో దోమతెరలు ఉపయోగించాలని, పూర్తి చేతుల దుస్తులు ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు.వ్యాధులు ప్రబలిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే ముందుగానే నివారణ చర్యలు చేపట్టడం ఎంతో మేలు చేస్తుందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీలు, ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో వెంటనే బ్లీచింగ్, ఫాగింగ్, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి ప్రజలను దోమల బారిన పడకుండా రక్షించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రత్యామ్నాయ పంటలకు మొగ్గు చూపాలి



**ధర్మారం జూలై 21( నినాదం)** మండలంలోని నంది మేడారం గ్రామం రైతు వేదికలో ప్రభుత్వ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుత తీవ్ర ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో వరి సాగుకు బదులు అతడి పంటల సాగుపై రైతులకు అవగాహన సదస్సును రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలెక్టర్ కోయ శ్రీహర్ష కలిసి పాల్గొన్నారు. ప్రస్తుత ఎల్ ని పరిస్థితుల కారణంగా వర్షపాతం తగ్గి అవకాశాలు ఎక్కువగా ఉన్నందున రైతులు సాంప్రదాయ వరిసాగు కు బదులు ఆరుతడి పంటలకు ఎక్కువ మొగ్గ చూపాలని రైతులు అవసరమైన విత్తనాలు సాంకేతిక సలహాలు ప్రభుత్వ సహాయ సహకారాలు అందుబాటులో ఎల్లప్పుడూ ఉంటాయని ప్రభుత్వం రైతులకు అన్ని విధాల అండగా నిలుస్తుందని అన్నారు. నంది మేడారం గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం ట్రాన్స్ఫార్మర్ పనులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్కు గురై మృతి చెందిన కట్ట అశోక్ కుటుంబానికి ప్రభుత్వం తరపున ఎనిమిది లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మంత్రి కుటుంబ సభ్యులకు అందజేశాడు అనంతరం గ్రామంలో 12 లక్షల నిధుల తో నూతనంగా నిర్మించిన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించారు . మండల అభివృద్ధి కార్యాలయంలో 34 మంది లబ్ధిదారులకు 34 లక్షల రూపాయలను కళ్యాణ లక్ష్మి చెక్కులను అలాగే 24 లక్షల 8 వేల500 రూపాయలు 73 మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు రంజిత్ యాదవ్, పార్టీ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్, మండల అభివృద్ధి అధికారి సుమలత, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివ,ఆయా గ్రామాల సర్పంచులు సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలి

**- రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్**

**భూపాలపల్లి ప్రతినిధి, జూలై 21(నినాదం):** రహదారులపై ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ తెలిపారు. మంగళవారం హైదరాబాద్ డా బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి అదనపు కార్యదర్శి డా ఇలంబర్తి, శాంతి భద్రతల అధికారులు, రవాణా, రహదారి భవనాలు, జాతీయ రహదారుల శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీస్, రవాణా, రహదారులు భవనాల శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలోని జాతీయ రహదా రులపై ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం జాతీయ రహదారులపై ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, జిల్లాస్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశాలు ప్రతినెల నిర్వహించాలని తెలిపారు. టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయాలని, రహదారులపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టాలని అంబులెన్స్ లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. ప్రమాదాలు జరిగిన వెంటనే క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, రహదారి భద్రతపై వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్న రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు అధికారుల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రహదారి భద్రత కమిటీ సమావేశాలు నిర్వహించి భద్రతా పరమైన చర్యలు తీసుకుంటున్నామని, రహదారిపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించి రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో పోలీస్, రవాణా, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పీడీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాల్ రాజ్



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 21 (నినాదం) :** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఫ్రంట్ (పీడీఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్. బాల్ రాజ్ ఎన్నికయ్యారు. హైదరాబాద్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన పీడీఎస్ఎఫ్ రాష్ట్ర నిర్మాణ జనరల్ బాడీ సమావేశంలో నూతన రాష్ట్ర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. బాల్ రాజ్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవంతో, ఇకపై రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మరింత సమర్థవంతంగా పనిచేస్తానని చెప్పారు. పార్టీ సిద్ధాంతాలు, నిర్ణయాలకు కట్టుబడి విద్యార్థుల పక్షాన నిరంతరం పోరాడుతానని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం, ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతం, నాణ్యమైన విద్య అందరికీ అందేలా ఉద్యమాలను మరింత ఉధృతం చేయడమే నూతన రాష్ట్ర కమిటీ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. విద్యా రంగాన్ని ప్రభావితం చేస్తున్న ప్రధాన సమస్యలపై నిరంతర పోరాటం కొనసాగిస్తామని బాల్ రాజ్ తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కల్పన, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టుల భర్తీ, ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్‌లను సకాలంలో విడుదల చేయడం, హాస్టల్ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు. అదే విధంగా నూతన విద్యా విధానం (ఎన్ఈపీ -2020) లో విద్యార్థి వ్యతిరేకంగా భావిస్తున్న అంశాలను వ్యతిరేకిస్తూ, ప్రభుత్వ విద్యను పరిరక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని తెలిపారు. విద్యార్థుల హక్కుల పరిరక్షణతో పాటు ప్రభుత్వ విద్యాభివృద్ధికి పీడీఎస్ఎఫ్ కట్టుబడి పనిచేస్తుందని స్పష్టం చేశారు. నూతన రాష్ట్ర కమిటీ ఎన్నికతో విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతమైన ఉద్యమాలు సాగుతాయని సమావేశంలో నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## పీసీసీ అధ్యక్షుడికి జాతీయ ఓబీసీ మహాసభల ఆహ్వాన పత్రిక అందజేత


**నిజామాబాద్ ప్రతినిధి, జులై 21 (నినాదం) :** ఆగస్టు 7న నిర్వహించనున్న 11వ జాతీయ ఓబీసీ మహాసభల ఆహ్వాన కరపత్రాన్ని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా నాయకులు నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అంద జేశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ మాట్లాడు తూ, మండల్ కమిషన్ సిఫార్సులు అమలులోకి వచ్చిన రోజైన ఆగస్టు 7ను పురస్కరిం చుకుని ప్రతి ఏడాది జాతీయ స్థాయిలో ఓబీసీ మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 11వ జాతీయ ఓబీసీ మహాసభలు కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగ ళూరులో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా ఉన్న 80 కోట్ల మంది ఓబీసీల సమ స్యల పరిష్కారంతో పాటు రాజకీయ సాధికారతే ఈ మహాసభల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుస్సా ఆంజనేయులు మాట్లాడుతూ, బెంగళూరులోని డాక్టర్ మన్మోహన్ సింగ్ సిటీ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఈ మహాసభలు జరగనున్నాయని తెలిపారు. దేశంలోని 29 రాష్ట్రాల నుంచి ఓబీసీ ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరుకానున్నట్లు నగర అధ్యక్షుడు దర్శనం దేవేందర్ వెల్లడించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌కు ఆహ్వాన కరపత్రాన్ని అందజేసిన ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగర మేయర్ కూరగాయల ఉమా రమేష్, డీసీసీ నగర అధ్యక్షు డు రామకృష్ణ బొబ్బిలి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, బుస్సా ఆంజనే యులు, దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్, చంద్రకాంత్, శ్రీలత, సాయి బసవ, దారం భూమ న్న, గంగాధర్, సత్యనారాయణ, అనిల్, శ్రీనివాస్, నరహరి తదితర బీసీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు ధర్మారంలో ఘన స్వాగతం



**ధర్మారం జూలై 21 (నినాదం)** టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కు, కొప్పుల ఈశ్వర్ కు ఈరోజు మండల కేంద్రంలో నంది మేడారం వ్యాక్స్ చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీధర్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో జరుగుతున్న రైతు సదస్సుకు కేటీఆర్ వెళుతున్న క్రమంలో ఈరోజు మండల కేంద్రంలో గల అంబేద్కర్ చౌరస్తాలో కేటీఆర్ కు గజమాలతో వివిధ గ్రామాల నుండి అనేకమంది ముఖ్య నాయకులు కార్యకర్తలు తరలివచ్చి ముఖ్యంగా మహిళ కార్యకర్తలు కేటీఆర్ కు వీర తిలకం దిద్ది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాధుల బారిన గురికాకుండా విద్యార్థులకు అవగాహన



**ఆర్మూర్, జులై 21 (నినాదం) :** బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలం పాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఎస్.మహేష్ కుమార్ ఆధ్వర్యంలో కమ్మర్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ ఆకుల మారుతి విద్యార్థులు వ్యాధుల భారిన గుడుకాకుండా ఉండేందుకై మంగళవారం రోజున పాఠశాల విద్యార్థులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు చేసి చికిత్స చేయడం జరిగింది. మందులు అందించడం జరిగింది. వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ జ్వారాలు (డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్) రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై పలు సలహాలు సూచనలు విద్యార్థులకు వివరించారు. వండిన ఆహార పదార్థాలను సరిగ్గా నిల్వ చేసుకోవాలని అలాగే ఇంటి చుట్టుపక్కల నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఆకుల మారుతి, ఏఎన్ఎం. సుజాత, ఆశావర్కర్లు ప్రవళిక, సుమలత, పాఠశాల ఉపాధ్యాయ బృందం, మహేష్ కుమార్, చంద్రశేఖర్, నరసింహ స్వామి, రాజేందర్, జయశ్రీ, త్రివేణి, మమత, రాజేశ్వరి, నచ్చయ్య,తదితరులు, పాల్గొన్నారు.

బుధవారం । తెలంగాణ
22 జూలై 2026
# నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## ఆర్మూర్ నారాయణ పాఠశాలలో ఘనంగా క్యాబినేట్ ప్రమాణ స్వీకార వేడుకలు

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 21 (నినాదం) :**
ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో విద్యార్థుల క్యాబినెట్ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీఎం గోపాల్ రెడ్డి, డీజీఎం రమణా రెడ్డి, ఏజీఎం శివాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏజీఎం శివాజీ పటేల్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం పాఠశాలల్లో క్యాబినెట్ ఎన్నికలు నిర్వహించడం వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం తో పాటు ప్రజాస్వామ్య పద్దతిలో ఎలా ఎన్నికలు జరుగుతాయో విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఈ ప్రక్రియ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ ఎన్నికల వలన విద్యార్థులకు ఉత్తమ నాయకత్వ లక్షణాల గురించి వివరించారు. ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్థులందరికి అభినందనలు తెలుపగా, ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులందరికీ అభినందించారు. హెడ్ బాయ్ గా 9వ తరగతి విద్యార్థి సుకుమార్, హెడ్ గర్ల్ గా 9వ తరగతి విద్యార్థిని సహస్ర డిప్యూటీ, హెడ్ బాయ్ గా రాహుల్, డిప్యూటీ హెడ్ గర్ల్ గా మాల్యాద, జూనియర్ హెడ్ బాయ్ గా రాజ్ ప్రణవ్, జూనియర్ హెడ్ గర్ల్ గా దీక్షిత ని అభినందించారు. నారాయణ విద్యా సంస్థల మెరుగైన విద్యతో పాటు, విద్యార్థులలో దాగివున్న ప్రతిభను వెలికి తీయడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. వేడుకల్లో గెలుపొందిన విద్యార్థుల తల్లిదండ్రులు కూడా హాజరై వారి సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రజని కుమారీ, పాఠశాల జెడ్ సీవో రాకేష్, ఏవో నవీన్, ఎలక్షన్ ఇంచార్జ్ రాజేశ్వర్, డీన్ సంతోష్, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు మోహన్, మీనాలు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ ప్రక్రియలో అప్రమత్తంగా వ్యవహరించాలి

**ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**

**కల్వకుర్తి జులై 21 (నినాదం)**
వెల్దండ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు పుట్టా రామిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్న గోలి శ్రీనివాసరెడ్డి, ఓటర్ల జాబితా సవరణలో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు, ముఖ్యంగా బీఎల్ఓలు అత్యంత బాధ్యతా యుతంగా వ్యవహరించాలని సూచించారు. అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో కొనసాగించేలా, కొత్తగా అర్హత పొందిన వారి పేర్లు నమోదు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా తయారీలో పారదర్శకత పాటించాలని, ప్రజల అభ్యంత రాలు, ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజలు కూడా తమ ఓటు హక్కును కాపాడుకునేందుకు ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సంబంధిత బీఎల్ఓ లేదా ఎన్నికల అధికారులకు తెలియజేయాలని ఆయన కోరారు. ప్రతి అర్హుడి ఓటు ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని, ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్, బి ఆర్ ఎస్ నాయకులు జంగిలి నిరంజన్, అంజి మాస్టర్, పోలె అశోక్, శ్రీనివాస్ రెడ్డి, హనుమంతు నాయక్, శుక్రు నాయక్, విజయ్ గౌడ్, గోరటి కొండలు తదితరులున్నారు.



## సాయి ప్రవల్లిక ను అభినందించి లక్ష రూపాయల చెక్కు అందజేసిన ఆశాదిఫ్ రెడ్డి

**కల్వకుర్తి జులై 21 (నినాదం)**
కల్వకుర్తి మండలంలోని తాండ్ర గ్రామంలో ఆసియాలో తొలిసారిగా నిర్వహించిన అండర్-23 ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్-2026లో మహిళల 4ఐ400 మీటర్ల రిలే విభాగంలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించి స్వర్ణ పతకం సాధించిన తెలంగాణ క్రీడాకారిణి సాయి ప్రవల్లికను తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు కాయితి ఆశాదీప్ రెడ్డి హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి, తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన సాయి ప్రవల్లిక విజయం ప్రతి యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రపంచ స్థాయి క్రీడాకారులు వెలుగులోకి రావచ్చని ఆమె నిరూపించారని ఆయన కొనియాడారు. అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి భారతదేశానికి ఒలింపిక్స్‌లో పతకం అందించాలనే లక్ష్యంతో శ్రమిస్తున్న సాయి ప్రవల్లికకు ప్రోత్సాహకంగా 2028 ఒలింపిక్స్ శిక్షణ కోసం తన వంతు సహాయంగా రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయాన్ని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాయితి ఆశాదీపురెడ్డి అందజేశారు. ఈ సహాయం కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, తెలంగాణ యువత ప్రతిభపై తమకున్న విశ్వాసానికి ప్రతీక అని పేర్కొన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడం సమాజం బాధ్యత అని, ప్రతిభను గుర్తించి అండగా నిలిస్తే దేశానికి మరిన్ని పతకాలు తీసుకురాగలరని కాయితి ఆశాదీప్ రెడ్డి అన్నారు. రాబోయే 2028 ఒలింపిక్స్లో కూడా సాయి ప్రవల్లిక భారత త్రివర్ణ పతాకాన్ని ప్రపంచ వేదికపై మరింత ఎత్తుకు ఎగురవేసి దేశానికి కీర్తి తీసుకురావాలని, ఆమె విజయ ప్రస్థానం మరెందరో యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు.



## విశ్వ శాంతి కలగాలని ఆంజనేయస్వామికి భక్తిశ్రద్ధలతో యజ్ఞాలు

**కల్వకుర్తి జులై 21 (నినాదం)**
కల్వకుర్తి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న బీఎస్ఎన్ఎల్ గ్రౌండ్‌లో శ్రీకృష్ణ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కృష్ణజ్యోతి స్వరూపానంద స్వామీజీ వారి దివ్య మంగళాశాసనాలతో నిర్వహిస్తున్న 91వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవం మూడో రోజు కార్యక్రమాలు సోమ వారం భక్తిశ్రద్ధల నడుమ వైభవంగా కొనసాగాయి. మూడవ రోజు ఆంజనేయ స్వామి యజ్ఞంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి తమ భక్తిని చాటుకున్నారు ప్రపంచ శాంతి, దేశాభివృద్ధి, ప్రజల ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, సమాజ శ్రేయస్సు, లోకక్షేమం కోసం నిర్వహిస్తున్న ఈ మహాయాగంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక హోమాలు, వేదపారాయణాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భజన లు, పూజా కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కల్వకుర్తి పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై యాగంలో పాల్గొని స్వామీజీ ఆశీర్వాదాలు పొందారు. యాగశాల ఆధ్యాత్మిక శోభతో కళకళలాడగా, భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతిరోజూ ఉదయం నుంచి రాత్రి వరకు యాగాలు, పూజలు, భజనలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిరంతరాయంగా నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులందరికీ ఉచిత భోజన ప్రసాదం ఏర్పాటు చేసినట్లు వెల్లడిస్తూ, కల్వకుర్తి మరియు పరిసర ప్రాంతాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాయా గాన్ని విజయ వంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, స్వామీజీ స్వరూప నంద, ఆర్య వైశ్య సంఘం రాష్ట్ర నాయకులు జూలూరు రమేష్ బాబు, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షు డు బాలకృష్ణ, రామస్వామి, శ్రీధర్, మనోహర్, వివిధ పార్టీల నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**భూపాలపల్లి ప్రతినిధి, జూలై 21(నినాదం):**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు మరియు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అన్ని జిల్లాలలో వేగవంతంగా పూర్తి చేసి, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలంలోగా పూర్తి చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ దరఖాస్తులను స్వీకరించి త్వరితగతిన ఆన్లైన్ పూర్తి చేయాలని తెలిపారు. అందిన ఫారాలు, దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ఓటరు



జాబితా సవరణ ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాల వారీగా పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తూ, పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పర్యవేక్షకులు విజయలక్ష్మి, ఏవో శ్రీనివాసులు, అబ్బాస్, నవీన్, ఈడీఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా సరైన సమయం లోగా వరకు పూర్తి చేయాలి : మెదక్ జిల్లా కలెక్టర్**

**వెల్దుర్తి, మెదక్ :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి తెలిపారు. మంగళవారం రాష్ట్ర ఎన్నికల అధికారి కార్యాలయం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు మరియు కలెక్టర్లు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ.లతో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను అన్ని జిల్లాలలో వేగవంతంగా పూర్తి చేసి, భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన కాలంలోగా పూర్తి చేయాలని తెలిపారు. అర్హులైన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవడంతో పాటు, అనర్హుల పేర్ల తొలగింపు, ఓటరు వివరాల సవరణ వంటి ప్రక్రియలను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పిస్తూ దరఖాస్తులను స్వీకరించి త్వరితగతిన ఆన్లైన్ పూర్తి చేయాలని తెలిపారు. అందిన ఫారాలు, దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి దరఖాస్తును నిష్పక్షపాతంగా పరిశీలించి, భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాల వారీగా పురోగతిని ప్రతిరోజూ సమీక్షిస్తూ, పెండింగ్ దరఖాస్తులను వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. మెదక్ కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్యూవరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను 83 % శాతం పూర్తి చేశామని, నిర్ణీత వ్యవధిలోనే అధికారుల సమన్వయంతో వేగవంతం చేస్తామని తెలిపారు. గడువులోగా డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్ల సమన్వయంతో ప్రక్రియను వేగవంతం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ , ఎన్నికల సూపర్డెంట్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపురం రైల్వే గేట్‌కు మోక్షం..

- ఆర్వోబి నిర్మాణంపై ముందడుగు
- ఎంపీ వద్దిరాజు చొరవకు దక్కిన ఫలితం

**ఖమ్మం, జులై 21(నినాదం ):**
చింతకాని మండలం రామకృష్ణాపురం సమీపంలోని 107 రైల్వే గేట్ వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జ (ఆర్ఓబీ) నిర్మాణానికి ఎట్టకేలకు అడుగు ముందుకు పడింది. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవ ఫలితంగా ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించింది. దానికి తోడు గ్రామస్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు చేసిన విజ్ఞప్తులు, వివిధ పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చిన కథనాలకు స్పందన లభించింది. ఈ మేరకు మంగళవారం స్థానిక తహసీల్దార్ బాబ్జి ప్రసాద్ ఆధ్వర్యంలో రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్, ఇతర అధికారులతో కలిసి రామకృష్ణాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఆర్వోబి నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ అంశం.. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆమోదం తదితర అంశాలపై సమీక్ష జరిపారు. ఈ సమావేశంలో గ్రామ



సర్పంచ్ గాదె నాగలక్ష్మి, ఉపసర్పంచ్ గాదె రామారావు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే రోడ్ సేఫ్టీ అధికారి సుందర్ సేన్ మాట్లాడుతూ.. ఆర్ఓబీ నిర్మాణానికి అవసరమైన ప్రక్రియలను వేగవంతం చేస్తున్నామని తెలిపారు. నిర్మాణం కోసం భూములు కోల్పోయే రైతులు పూర్తి సహకారం అందించాలని కోరారు. భూమి కోల్పోయిన రైతులకు ప్రభుత్వం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం తగిన పరిహారం అందజేస్తామని, ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే సర్వే పనులు ప్రారంభించి నిర్మాణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. గ్రామంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు సహకరిస్తే ఆర్ఓబీ నిర్మాణం త్వరితగతిన పూర్తయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**-ఎంపీ వద్దిరాజు కృషి..**

రామకృష్ణాపురం రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం గ్రామస్తులంతా ఏడాది క్రితం ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు రవిచంద్ర స్పందించి ఢిల్లీలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ సందర్భంగా రామకృష్ణా పురం వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణ ఆవశ్యకత గురించి మంత్రికి వివరించారు. ఆ మేరకు కొద్ది రోజులకే రైల్వే మంత్రి స్పందించి ఎంపీ రవిచంద్ర కు లేఖ రాశారు. బ్రిడ్జి నిర్మాణ అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, దీనిపై తొందరలో సముచిత నిర్ణయం తీసుకుంటామని హామీ ఇస్తూ మంత్రి అశ్విని వైష్ణవ్ హామీ ఇచ్చారు. ఆ మేరకు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రైల్వే మంత్రిత్వ కార్యాలయం నుంచి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రామకృష్ణాపురం గ్రామస్తులు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర కు కృతజ్ఞతలు తెలిపారు.

# శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలి

**కామారెడ్డి రూరల్,జూలై 21 ( నినాదం ) :**
మంగళవారం రోజు ఉదయం ఎల్లారెడ్డి మండలంలోని తిమ్మారెడ్డి గ్రామాన్ని ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్.శ్రీనివాస్ రావు సందర్శించి గ్రామస్తులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ,నేరస్థుల గుర్తింపు,దర్యాప్తు వేగవంతం కావడంతో పాటు ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుందని వివరించారు. ప్రతి గ్రామంలో,ప్రతి వీధిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తూ, అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, ఓటీపీలు,బ్యాంకు వివరాలు,అనుమానాస్పద లింకులు,నకిలీ పెట్టుబడి ఆఫర్లు, పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో జరిగే ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎలాంటి సైబర్ మోసానికి గురైనా వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు లేదా సమీప పోలీస్



స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. మాదక ద్రవ్యాలు,గంజాయి వల్ల యువత భవిష్యత్తు నాశనం కావడంతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం పడుతుందని వివరించారు. గ్రామంలో ఎక్కడైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాల విక్రయాలు,వినియోగం లేదా ఇతర అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. గ్రామస్తులు ఈ అవగాహన కార్యక్రమాన్ని అభినందిస్తూ,గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నివారణలో పోలీసు శాఖకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎస్‌హెచ్ఓ రాజు,పోలీసు సిబ్బంది మరియు గ్రామ పెద్దలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించాలి

**కామారెడ్డి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి**

**కామారెడ్డి రూరల్,జూలై 21 ( నినాదం ) :**
భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి అన్నారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద రెడ్డి అన్నారు. వనమహోత్సవంలో భాగంగా మంగళవారం కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఈత మొక్కలు నాటారు.





**పర్యావరణ పరిరక్షణ కోసం..**

ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ,పచ్చదనం పెంపొందించడం కోసం ప్రభుత్వం చేపడుతున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని కోరారు. నాటిన ప్రతిమొక్కను సంరక్షించడం ద్వారానే పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఈత చెట్ల పెంపకం గౌడ కుల వృత్తిదారుల జీవనోపాధికి ఎంతో ఉపయోగకరమని, ఈతమొక్కల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామీణ ఆర్థికాభివృద్ధికి కూడా తోడ్పాటు అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమయ్యల లక్ష్మీరాజు,ఉప సర్పంచ్ లక్ష్మీ నారాయణ,అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణ్ చంద్ర,సీఐ సంపత్ కృష్ణ,ఎస్సైలు విక్రమ్ కుమార్,శ్రీనివాసరావు,ఏపీవో అన్నపూర్ణ,హెడ్ కానిస్టేబుళ్లు జాన్,ఫరీద్,కానిస్టేబుళ్లు ఘోరీ,రాజు,దినేష్,శరత్,పవన్,బాబు పాల్గొన్నారు.

## వీధిదీపాలు లేక అల్లాడుతున్న ఆరో వార్డు ప్రజలు

**టిఆర్ఎస్ 6 వ వార్డు ఇంచార్జ్ భూక్యా రాంబాబు.**

**మిర్యాలగూడ జులై 21 (నినాదం ) :**
మున్సిపాలిటీ లో నివసించే ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు కూడా అధికార పార్టీ నేతల కనుసన్నలలో పనిచేస్తున్నారని టిఆర్ఎస్ అరవ వార్డ్ ఇంచార్జ్ భూక్య రాంబాబు ఆరోపించారు. మంగళవారం తన వార్డు ప్రజలు పడుతున్న ఇబ్బందుల విషయాన్ని మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ ఊరికి చివరన గల ఆరో వార్డు లో వీధివీపాలు వెలగక కనీసం నెలరోజులవుతుందని, ఈ విషయమై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం లేదని ఆరోపించారు. వెంటనే అధికారులు స్పందించి తమ వార్డు సమస్యలను పరిష్కరించాలని కోరారు.

## మరణించిన కుటుంబాలకు కర్నాటి విద్యాసాగర్ ఆర్థిక సాయం

**మునుగోడు, జులై 21 (నినాదం):**
మునుగోడు నియోజకవర్గ, నాంపల్లి మండలం. పెద్దాపురం గ్రామపంచాయతీలో, ఇటీవల కోరె అంజయ్య, కడారి నరసింహ అనే ఇద్దరు వ్యక్తులు వేరువేరు రోజుల్లో మరణించడం జరిగింది. అట్టి విషయం తెలిసి వారి కుటుంబానికి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి విద్యాసాగర్ కుటుంబానికి 50 కిలోల బియ్యాం చొప్పున రెండు కుటుంబాలకు కలిసి 100 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందజేసీ వాళ్ల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. అట్టి బియ్యాని, సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్, సతీమణి అనసూర్య మరియు ఉప సర్పంచ్ బక్క రాంబాబు 5వ వార్డు నెంబర్ పల్లె యాదయ్య చేతుల మీదుగా వాళ్ల కుటుంబాలకు అందజేయడం జరిగింది.

## మహిళను వేధించిన వ్యక్తి పై కేసు

**భీమదేవరపల్లి జూలై 21 (నినాదం):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలానికి చెందిన ఓ వివాహితతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, ఓయో రూమ్స్‌కు రావాలని ఒత్తిడి చేసిన యువకుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, గట్ల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పెదవేనా హరికృష్ణ అనే వ్యక్తి బాధిత వివాహితను వేధిస్తూ, తనతో ఓయో రూమ్స్‌కు రావాలని ఒత్తిడి చేశాడు. ఆమె నిరాకరించడంతో, ఆమెను మరియు ఆమె కుమారుడిని చంపేస్తానంటూ బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మంగళవారం పోలీసులు పెదవేనా హరికృష్ణపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మహిళలను వేధించడం, బెదిరింపులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ముల్కనూర్ ఎస్సై రాజు హెచ్చరించారు.




## ఘనంగా లయన్ కట్టా కృష్ణార్జునరావు జన్మదిన వేడుకలు

**వైరా, జూలై 21( నినాదం):**
వైరా నియోజకవర్గ కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా నాయకులు, మాజీ వైరా మండల పరిషత్ చైర్మన్, లయన్ కట్టా కృష్ణార్జునరావు జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, అభిమానులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు, కృష్ణార్జున రావు అభిమానులు మాట్లాడుతూ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, ప్రజా సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల, పట్టణ మాజీ అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, మద్దెల రవి, అప్పం సురేష్, సిరిపురం సర్పంచ్ శెట్టిపల్లి శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు నల్లమోతు సురేష్, బిఆర్ఎస్ నాయకులు లాల్ మహమ్మద్, ఏదునూరి శ్రీనివాసరావు, సక్కుబాయి, దారెల్లి పవిత్ర కుమారి, నూకల వాసు, నూకల ప్రసాద్, మిట్టపల్లి కిరణ్, బొడ్డు రామకృష్ణ, వజినేపల్లి చక్రవర్తి, మిట్టపల్లి సత్యంబాబు, ఏలూరు నరసింహారావు, కొల్లా రాంబాబు, వేముల శివ, వీరన్న, సింగవరపు నరేష్, గుగులోత్ శివ, మాచర్ల శంకర్, వల్లెపు రాము తదితరులు పాల్గొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం



## గణేష్ చక్రవర్తిని సన్మానించిన మహాలక్ష్మి ఆలయ నూతన కమిటీ సభ్యులు

**నిర్మల్ ప్రతినిధి, జూలై 21 (నినాదం):** నిర్మల్ పట్టణంలోని మహాలక్ష్మి ఆలయ నూతన కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పెండం శ్రీనివాస్ మహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ కాళ్ల రాజు, వైస్ చైర్మన్ పోతుగంటి శ్రీను, పాతర్ల సూర్యతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.



## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మహాదేవపూర్ జులై 21, (నినాదం);** మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో పలు కుటుంబాలను పరామర్శించారు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు సయ్యద్ సాజిద్ తండ్రి షౌకత్ , బెగ్లూర్ లో దండెల సుగుణ, బుర్రి వెంకన్న గౌడ్ లు మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సల్ల శ్రీనివాస్ రెడ్డి కాలు ఫ్రాక్చర్ కాగా అతనిని ఓదార్చి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శాఖ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత, మహదేవపూర్ మాజీ సర్పంచ్ శ్రీపతి బాపు, అలీమ్ ఖాన్ తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఐ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాలు ప్రారంభోత్సవం

**మునుగోడు, జులై 21 (నినాదం):** మంగళవారం సీసీ కెమెరాల ప్రారంభోత్సవం, మొక్కల నాటే కార్యక్రమం లో భాగంగా,యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు ఎస్పీ మరియు చౌటుప్పల్ డీఎస్పీ ఆదేశాలు, మార్గదర్శకత్వంలో, మునుగోడు నియోజకవర్గ, యాదాద్రి భువనగిరి జిల్లా. చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ జి. మన్మధ కుమార్ ఆధ్వర్యంలో ఆరెగూడెం గ్రామ పరిధిలో సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ, సీసీ కెమెరాలు నేరాల నివారణలో, నేరస్తులను గుర్తించడంలో, ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు, గ్రామ ప్రజలు ప్రతి గ్రామం, కాలనీ, వ్యాపార సంస్థలు మరియు ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటి హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనం పెంపొందించడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

**జమ్మికుంట, జూలై 21 (నినాదం)** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం కనగర్తి గ్రామానికి చెందిన పేరుక రాజయ్య(58) అనే వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం బ్రతుకుతెరువు నిమిత్తం గత 18 సంవత్సరాల క్రితం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కుల గూడెం గ్రామంలో నివసిస్తూ హమాలి పని చేసేవాడు. గత సంవత్సర క్రితం పక్షవాతం రావడంతో తీవ్రంగా బాధపడుతూ దుర్గా కాలనీ సమీపంలో రైల్వే ట్రాక్ పై గుర్తుతెలియని రైడ్ కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య లక్ష్మీ తో పాటు నలుగురు కూతుళ్లు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.



## ప్లాస్టిక్ వినియోగంపై కొరడా

**జమ్మికుంట, జూలై 21 (నినాదం)** జమ్మికుంట పరిధిలో మంగళవారం నిర్వహించిన వారసంత లో ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కవర్ల వినియోగంపై మున్సిపల్ సిబ్బంది కొరడా జులపించారు. మున్సిపల్ శానిటరీ సూపర్వైజర్ కిరణ్ వ్యాపారులు ప్రభుత్వ నిషేధిత ప్లాస్టిక్ కావాలని వాడుతూ వినియోగ దారులకు అందించడం పై మండిపడ్డారు. వినియోగదా రులకు అందిస్తున్న ప్లాస్టిక్ కవర్లను వారు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున స్వామి, సానిటరీ ఇన్స్పెక్టర్ ఇల్లందుల రమేష్ ఆదేశాల మేరకు నిషేధిత ప్లాస్టిక్ కవర్ల పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగిం దని తెలిపారు. ఇకపై ఎవరైనా నిషేధిత ప్లాస్టిక్ కవర్లను వినియోగిస్తే సహించదలేదని ప్లాస్టిక్ రహిత జమ్మికుం టగా మార్చడమే లక్ష్యమని ప్రజలు వ్యాపారస్తులు వినియోగదా రులు మున్సిపల్ సిబ్బందికి సహకరించి స్వచ్ఛ ఏర్పాటుకు సహకారం అందించాలని సూచించారు.



# పెంచుతానన్న పెన్షన్ ఇవ్వాలి

**ఖమ్మం, జులై 21(నినాదం ):** రాష్ట్ర ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత ఎంతమంది పెన్షన్ పెంచకుండా కాలియాపన చేస్తున్నాయని తెలంగాణ మురారి మహిళా సంఘం అధ్యక్షురాలు దేవి అన్నారు. మంగళవారం తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా కమిటీ సమావేశం ఖానాపురం ఆఫీస్ నందు భూక్య మణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు పి ఆర్ దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెంచుతానని చెప్పినటువంటి పెన్షన్ వృద్ధాప్య వితంతు వికలాంగుల ఒంటరి మహిళల పెన్షన్ 4000 మరియు 6000 వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలైనటువంటి పట్టణ పేదలకు దాదాపు 20 సంవత్సరాలుగా కూలీ నాలి చేసుకుని జీవిస్తున్నటువంటి వారికి నిలువ నీడ లేక డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు అప్లై చేసిన కలెక్టర్కు విన్నవించిన ఆర్డిఓ కి విన్నవించిన ఇంతవరకు అర్హులైన వారికి ఇండ్లను కేటాయించలేదని ప్రభుత్వం వెంటనే నిరుపేదలను గుర్తించి వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలని కోరారు . ఢిల్లీ జంతర్ మంతర్ లో సోనం వాంగ్చుక్ 21 రోజులుగా ఆమరణ నిరవధిక దీక్షను భగ్నం చేసి హాస్పటల్ కి తరలించినా కూడా ట్రీట్మెంట్ కి సహకరించకుండా వెంటనే కేంద్ర మంత్రిని రాజీనామా చేసే వరకు నాకు ఎటువంటి ఫ్లూయిడ్స్ ఎక్కించవద్దని



ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే వెంటనే వారి సమస్యను పరిష్కరించాలని అన్నారు . కాక్రోచ్ పార్టీ అభిజిత్ ఢిల్లీ జంతర్ మంతర్లో ప్రజెంట్ ఆమరణ నిరాహార దీక్షకు కూర్చుంటే యువత మొత్తం కూడా అక్కడికి చేరి ఢిల్లీ మొత్తాన్ని గడగడ లాడిస్తున్నారు వారి మీద భాష్ప వాయువు ప్రయోగం పోలీసుల లాఠీచార్జి అరెస్టులు వారి ఉద్యమాన్ని ఆపలేకపోతున్నాయి 12 సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వం బిజెపి దేశ యువతను టోటల్ వ్యవస్థని నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి కనబడతావుంది వారికి ఎటువంటి ఉద్యోగాలు కానీ సరైన భద్రత లేకుండా పోయింది కేంద్ర ప్రభుత్వం ఇకమీదటైనా దేశ యువత మీద దృష్టి సారించకపోతే బిజెపి కనుమరుగైపోతుందని అన్నారు . మహిళలపై దాడులు ఎక్కువవుతున్న ఈ రోజుల్లో సినిమా యాక్టర్ డాక్టరు రాజశేఖర్ సతీమణి జీవిత రాజశేఖర్ సోషల్ మీడియాలో మాట్లాడిన తీరు మహిళలకి అభ్యంతరకరం ఎందుకంటే ఒక భర్త ఎంతమందితోనైనా ఎఫైర్స్ పెట్టుకోవచ్చు వచ్చిన నష్టం ఏంటి వదిలేయాలి అని చెప్పడం మహిళలోకానికి ఆమె ఏమి సందేశం అందిస్తున్నారు ఆలోచించుకోవాల్సిన అవసరం ఉంది . ఆమె తీరును మార్చుకోవాలని అన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ వీరనారి మహిళా సంఘం జిల్లా నాయకులు సిహెచ్ సత్యవతి , తిప్పర్తి రమ్య , వరద లలిత , కటకం వెంకటలక్ష్మి , మండల్ భవాని , కోటేశ్వరి , నాగలక్ష్మి , సునీత , రమాదేవి , శ్రీదేవి , ఉపేంద్ర , అనంతలక్ష్మి , ప్రవల్లిక , కామన దుర్గ భవాని , భవాని తదితరులు పాల్గొన్నారు .

## కామన్ సర్వీస్ కేంద్రాన్ని ప్రారంభించిన ప్రధాన జిల్లా న్యాయమూర్తి

**కామారెడ్డిప్రతినిధి, జూలై 21(నినాదం)** ప్రజలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్ )కార్యక్రమానికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తులను సులభంగా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించేందుకు, జిల్లా న్యాయ సేవా సంస్థ, కామారెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక కామన్ సర్వీస్ కేంద్రం మంగళవారం ప్రధాన జిల్లా న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవా సంస్థ చైర్‌పర్సన్ పి. ముక్తిద ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాన జిల్లా న్యాయమూర్తి మాట్లాడుతూ, "సర్"కార్యక్రమానికి సంబంధించిన దరఖాస్తులను ప్రజలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తన దృష్టికి న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ద్వారా, అలాగే పత్రికా కథనాల ద్వారా వచ్చినట్లు తెలిపారు. ప్రజల సౌకర్యార్థం జిల్లా కోర్టు ప్రాంగణంలోనే తాత్కాలిక కేంద్రం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని భావించి, జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా జిల్లా కలెక్టర్ ని అభ్యర్థించగా, వెంటనే సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులను ఆదేశించి ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయించి నందుకు జిల్లా పరిపాలనకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కేంద్రం ద్వారా న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు సిబ్బంది, అడ్వకేట్ క్లర్కులు, కక్షిదారులు మరియు సాధారణ ప్రజలు సర్ దరఖాస్తులను సులభంగా నమోదు చేసుకొని ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర , జేసీ.విక్టర్, అదనపు జిల్లా కలెక్టర్ టి. నాగరాణి, కార్యదర్శి, జిల్లా న్యాయ సేవా సంస్థ, డా. సూర సుమలత, సీనియర్ సివిల్ జడ్జి, జూనియర్ సివిల్ జడ్జి బి. దీక్ష బి. నారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్యామ్ గోపాల్ రావు, ప్రభుత్వ న్యాయవాది, హిమబిందు మండల రెవెన్యూ అధికారి,



కోర్టు ప్రధాన పరిపాలనాధికారి రాంచందర్, సూపరింటెండెంట్ భుజంగరావు, వెంకట్ రెడ్డి, చంద్రసేన్ రెడ్డి, పారా లీగల్ వాలంటీర్ విజయ్ కుమార్, న్యాయవాదులు, న్యాయస్థాన సిబ్బంది, పోలీసు అధికారులు, కక్షిదారులు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**సర్ కార్యక్రమాన్ని 100% పూర్తి చేయడమే లక్ష్యం: ఎక్కటీ రఘుపాల్ రెడ్డి**

**జమ్మికుంట :** వీణవంక మండలంలో నిర్వహిస్తున్న సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేసి హుజురాబాద్ నియోజకవర్గంలో మండలాన్ని మొదటి స్థానంలో నిలబెట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటీ రఘుపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.సర్ కార్యక్రమంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజాస్వామ్య పరిరక్షణలో అత్యంత కీలకమైందన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని పేర్కొన్నారు. ప్రతి బిఎల్ఏ , కోఆర్డినేటర్ తమకు అప్పగించిన బాధ్యతలను సేవాభావంతో నిర్వహించాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఒక్క అర్హుడైనా జాబితా నుంచి మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలోని సర్ కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయడంతో పాటు, ప్రతిరోజూ పురోగతిని సమీక్షిస్తూ నిర్దేశిత గడువులో లక్ష్యాన్ని సాధించాలని సూచిం చారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే కార్యక్రమం విజయవంత మవుతుందని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరి పాత్ర ఎంతో కీలకమని ఎక్కటీ రఘుపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగాడి తిరుపతి రెడ్డి, ఎండీ సాహెబ్ హుస్సేన్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్ల శ్రీనివాస్, సర్పంచ్ చంద్ర మొగిలి, కాంగ్రెస్ నాయకులు ఎల్లారెడ్డి, నల్ల కొండారెడ్డి, పంజాల సతీష్ గౌడ్, చేపూరి రాజు, పాణిగంటి మధుకర్, పల్లెర్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ రహదారి విస్తరణ పనుల్లో
# నాణ్యతకు తిలోదకాలు..!

- అధికారుల నిర్లక్ష్యంతో కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం..!
- ప్రజల సొమ్ముతో చేసే పనుల్లో అవినీతి, నిర్లక్ష్యం సహించేది లేదు..!
- ప్రమాణాలు పాటించకపోతే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి నేరుగా ఫిర్యాదు చేస్తా: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్చెరు, జూలై 21 (నినాదం)** రూ.1,200 కోట్ల భారీ వ్యయంతో మదీనాగూడ నుంచి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి--65 విస్తరణ పనుల్లో జరుగుతున్న తీవ్ర నిర్లక్ష్యం, నాణ్యతా లోపాలపై పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సౌకర్యం కోసం చేపట్టిన అభివృద్ధి పనులను కొందరు కాంట్రాక్టర్లు తమ స్వార్థ ప్రయోజనాలకు వేదికగా మార్చుకున్నారని మండిపడ్డారు. మంగళవారం సాయంత్రం పటాన్చెరులోని తన క్యాంపు కార్యాలయంలో జాతీయ రహదారుల సంస్థ అధికారులు, కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని బీహెచ్ఈఎల్ చౌరస్తా నుంచి రుద్రారం గణేష్ గడ్డ వరకు జరుగుతున్న రహదారి విస్తరణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పూర్తిగా గాలికొదిలేశారని ఆయన ఆరోపించారు. నిర్మించిన కొద్ది రోజులకే సర్వీస్ రోడ్లు దెబ్బతినడం, వర్షపు నీటి కాలువలు కూలిపోవడం అధికారుల పర్యవేక్షణ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.రహదారి విస్తరణలో వెలికితీసిన విలువైన మట్టిని ప్రజా అవసరాలకు వినియోగించకుండా ప్రైవేట్ సంస్థలకు అమ్ముకోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు ఆ మట్టిని అందించాలని ఎన్నిసార్లు కోరినా స్పందించకపోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. రహదారి విస్తరణలో తొలగించిన మహనీయుల విగ్రహాలను పటాన్చెరు సాకి చెరువు కట్టపై ప్రతిష్ఠించాలని పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోకపోవడం ప్రజల మనోభావాలను దెబ్బతీయడమేనని అన్నారు.ఇప్పటివరకు 20 సార్లకు పైగా సమీక్ష సమావేశాలు నిర్వహించినా పనుల్లో ఎలాంటి మార్పు కనిపించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు.కాంట్రాక్టర్లు, అధికారులు వెంటనే తమ పనితీరును మార్చుకుని నాణ్యతతో పనులు పూర్తి చేయాలని, లేకపోతే ప్రజల తరఫున కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు పూర్తి వివరాలతో ఫిర్యాదు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా చేస్తానని హెచ్చరించారు.ఈ సమీక్ష సమావేశంలో జాతీయ రహదారుల సంస్థ డీఈ సందీప్, కాంట్రాక్టర్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





## ప్రజాధనం దుర్వినియోగం చేసే ఎజెండా అంశాలను తొలగించాలి బిజెపి కౌన్సిల్లా డిమాండ్

**అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) గిరికి అభ్యంతర పత్రం అందజేశారు.**

**కామారెడ్డి రూరల్,జూలై 21 ( నినాదం ) :** ఈ నెల 23తేదీ గురువారం రోజున నిర్వహించ తలపెట్టిన కామారెడ్డి మున్సిపల్ సర్వ సభ్య సమావేశం ఎజెండా లోని కొన్ని అంశాలు ప్రజా ధనం దుర్వినియోగం అయ్యేలా ఉన్నాయని వాటిని ఎజెండా నుండి తొలగించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అందుబాటులో లేని కారణంగా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) గిరి కి బీజేపీ మున్సిలర్ కౌన్సిలర్ లు డీసెంట్ నోట్ (అభ్యంతర పత్రము) సమర్పించిన.ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరీ శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ నెల 23 తేదీ గురువారం తేదీన మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే కామారెడ్డి మున్సిపల్ సర్వ సభ్య సమావేశం ఎజెండా అంశాలలో చాలా అంశాలు అభివృద్ధి ,పారిశుధ్యం వంటి అంశాలు కాకుండా కొంత మంది వ్యక్తిగత ఎజెండా లా ఉందని, అభివృద్ధి,ప్రజా సంక్షేమం గాలికి వదిలి బిల్లులు పెట్టి ప్రజా ధనం దుర్వినియోగం చేసే ప్రయత్నం చేస్తున్నారని దీనిని బీజేపీ సహించదని అన్నారు.గత రెండు సమావేశాల సందర్భంగా కూడా ఇలాంటి బిల్లుల విషయంలో బీజేపీ కౌన్సిలర్ లు అడ్డు చెప్పడం జరిగిందని,కానీ మళ్ళీ అదే రకంగా ఎజెండా పంపడం దురదృష్టకరం అని అన్నారు.కామారెడ్డి పట్టణంలో ఒక్క రూపాయి కూడా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేయనివ్వం అని అన్నారు.



## ఎంపీడీవోను కలిసిన అన్నారుగూడెం సర్పంచ్, ఉప సర్పంచ్

**గ్రామ సమస్యల పరిష్కారానికి వినతి..**

**ఎస్సీ కాలనీ డ్రైనేజీ పనులకు రూ.25 లక్షల నిధుల విడుదల కోరుతూ విజ్ఞప్తి**

**ఖమ్మం ప్రతినిధి, తల్లాడ, జూలై 21 (నినాదం):** అన్నారుగూడెం గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారం కోసం గ్రామ సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు మంగళవారం తల్లాడ మండల అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీధర్ రాజును కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రధాన సమస్యలను ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లిన వారు, ఎస్సీ కాలనీలో సైడ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రభుత్వం రూ.25 లక్షలు మంజూరు చేసినప్పటికీ ఇప్పటి వరకు నిధులు విడుదల కాకపోవడంతో పనులు ప్రారంభం కాలేదని వివరించారు. వర్షాకాలంలో కాలనీలో వరదనీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇళ్లలో కూడా ఉండలేని పరిస్థితులు నెలకొంటున్నాయని తెలిపారు. మంజూరైన నిధులను వెంటనే విడుదల చేస్తే డ్రైనేజీ నిర్మాణం చేపట్టి వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. దీంతో పాటు గ్రామంలో తాగునీటి సమస్య, కొత్త బోర్ల ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన అంశాలను కూడా ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో శ్రీధర్ రాజు, గ్రామసభలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులపై తీర్మానాలు చేసి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. నిబంధనల మేరకు సాధ్యమైనంత వరకు సహకరిస్తూ గ్రామాభివృద్ధికి తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చినట్లు గ్రామ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొడ్ల ప్రభాకర్, ఉపసర్పంచ్ కొమ్మినేని వెంకటేశ్వర్లు, నాయకులు పొన్నం కృష్ణయ్య, కొత్తపల్లి దానయ్య, ఇస్నపల్లి శ్రీను, కందుల నారాయణ, ఇస్నపల్లి చిన్నకృష్ణ, గొడ్ల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



## సర్ ప్రక్రియ పారదర్శంగా ఉండాలి

**డీసీసీ అధ్యక్షుడు కొత్త కాపు శివసేనారెడ్డి**

**వనపర్తి ప్రతినిధి, జులై 21 (నినాదం)** జిల్లాలో ఎక్కడ కూడా ఓటు చోరీకి తావు లేకుండా సర్ ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని డీసీసీ అధ్యక్షుడు, స్పోర్ట్స్ అథారిటీ స్టేట్ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి కోరారు. రాష్ట్రంలో నడుస్తున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా సమర్థవంతంగా, వేగవంతంగా పూర్తి చేయాలని బిఎల్ ఏ -2 లు, ఇన్చార్జిలు, మండల, పట్టణ అధ్యక్షులకు ఆయన దిశానిర్దేశం చేశారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సర్ ప్రక్రియ పురోగతిపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా శివసేనా రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని, ఏప్పటికప్పుడు టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ జూమ్ కాల్ ద్వారా సమీక్షిస్తున్నారని చెప్పారు. క్షేత్రస్థాయిలో బిఎల్ఏ -2, ఇన్చార్జిలు సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అలాగే సర్ డిజిటలైజేషన్ ప్రక్రియ మొదలైన నాటి నుంచి మండలాలు, గ్రామాల వారీగా నివేదికను పరిశీలిస్తూ కొన్ని గ్రామాలలో మందకోడిగా నడుస్తున్న బూత్ ల పై ప్రత్యేక దృష్టి పెట్టి నడుచుకోవాలన్నారు. మిగిలిన సమయాన్ని గుర్తుపెట్టుకుని, గ్రామాలు, మండలాల్లో ఉంటూ పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే 100% పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూధన్, పట్టణ అధ్యక్షుడు కదిరే రాములు, ఇన్చార్జిలు బి.కృష్ణ, కోళ్ల వెంకటేష్, శరవంద, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



## గ్రామ దేవతలు ప్రజలకు రక్షణ కవచాలు

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**గోపాల్ పేట, జూలై 21 (నినాదం)** గ్రామ దేవతలు ప్రజలకు రక్షణ కవచాలని, బోనాలు మన సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం గోపాల్ పేట మండల కేంద్రంలో అత్యంత వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి బోనాలు ఎత్తుకున్న మహిళలకు స్వాగతం పలికి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు ఆలయ మర్యాదలతో నిరంజన్ రెడ్డిని ఆహ్వానించి సన్మానించారు. అనంతరం మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ బోనాలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని, భక్తిభావాలు పెరిగి సమాజంలో సుఖఃసంతోషాలు కలుగుతాయని అన్నారు. పెద్దమ్మ తల్లి దయతో ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలు, అష్టాయిశ్వర్యలతో ఉండేలా ఆశీర్వదించాలని నిరంజన్ రెడ్డి అమ్మ వారిని ప్రార్థించారు. పెద్దమ్మ పండుగ సందర్భంగా వెలసిన తినుబండారాల దుకాణాలను సందర్శించి నిరంజన్ రెడ్డి వ్యాపారస్తులను ఆప్యాయంగా పలకరించి అక్కడి స్వీట్స్ తమ వెంట ఉన్న శ్రేణులకు, భక్తులకు పంచి కొద్దిసేపు సందడి చేశారు. మాజీ మంత్రి వెంట సర్పంచ్ కర్రోళ్ల స్వప్న భాస్కర్, బి.బాలరాజు, రాజేష్ గౌడ్, ఎద్దుల గోపాల్, వడ్డే గోపాల్, మన్నే నాయక్, మతీన్, బాబు మేస్త్రీ తదితరులు ఉన్నారు